# ఉపాధిలో కూలీలకు కోత మిగిల్చారు

## బడేవారిపాలెంలో కూలీలను వర్గాలుగా విడగొట్టి పనిచేయిస్తున్న వైనం?

## నాయకులు ఇళ్లల్లో కూర్చొని మస్టర్లు వేసే విధానం ఎక్కడ నేర్చుకున్నారు.?

## కొందరి కూలీలకు నో.. డిమాండ్

## హైదరాబాదులో ఉండేవారికి రోజుకు రూ.300!

## జెడ్పీటీసీ ఇంటూరి భారతి

## సీజనల్ వ్యాధులు పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి ... ఎంపీపీ పొనుగోటి మౌనిక







**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 23**

ఉపాధి హామీలో అవినీతికి తెర లేపారని కూలీలను వర్గాలుగా విడగొట్టి పనిచేయిస్తున్నారని, అంతే కాకుండా పనికి రాకుండా హైదరాబాద్, బెంగుళూరులో ఉండే వారికి 300 రూపాయలు ఏ విధంగా వేతనం చెల్లిస్తారని జెడ్పీటీసీ ఇంటూరి భారతి అధికారులను నిలదీశారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పొనుగోటి మౌనిక అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది . ఈ సమావేశానికి పలు శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ ఇంటూరి భారతి, ఎంపీపీ పొనుగోటి మౌనిక మాట్లాడుతూ బడేవారిపాలెం గ్రామంలో ఉపాధి కూలీలను వర్గాలుగా విడగొట్టి భారీ ఎత్తున స్కామ్‌కు తెరలేపారన్నారు. రోజువారి కూలీలను కూలీల అనుమతి లేకుండా పార్టీలు పరంగా విభజించి పనిచేయించడమే కాకుండా అధికార పార్టీ నాయకుల ఇళ్ళలో కూర్చుని ఉపాధి హామీ సిబ్బంది మస్టర్లు వేస్తూ భారీ ఎత్తు స్కాంకు తెరలేపుతున్నారని అన్నారు. అధికారులు ఏ ధైర్యం తో ఇంత వ్యవహారం చేస్తున్నారని ఉపాధి హామీ అధికారులను నిలదీశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బడేవారిపాలెం గ్రామంలో ఉపాధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. బడేవారిపాలెం లోనే జరుగుతుందా లేక అన్ని గ్రామాల్లో ఇదే విధంగా పనులు జరుపుతున్నారా అని ప్రశ్నించారు. డిమాండ్ పెట్టమని అడిగితే ఎందుకు పెట్టడం లేదో చెప్పాలన్నారు. ఓ పక్క ప్రభుత్వం ఎలాంటి అవినీతికి తావు లేకుండా, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని, ఇచ్చిన కొలతలు ప్రకారం కూలీలు పనిచేసినప్పుడు, అందరికీ సమాన వేతనం కల్పించాలనేది ప్రభుత్వ ఉద్దేశమైనప్పుడు , మరి ఇక్కడ ఉపాధి సిబ్బంది ప్రభుత్వ ఆదేశాలను ఎందుకు బేఖాతరు చేస్తున్నారని అడిగారు. కేంద్ర ప్రభుత్వం కూలీలకు రోజుకు 300 రూపాయల తగ్గకుండా వేతనం చెల్లించే విధానాన్ని అధికారులు మరిచి పోయారా! అధికార పార్టీ నాయకులకు లొంగిపోయారా! పార్టీలవారీగా ఉపాధి కూలీలను విభజించి డబ్బులు వేయమని ఎవరు చెబితే చేస్తున్నారో చెప్పాలని అన్నారు. ఇక్కడ సమస్యని ప్రశ్నిస్తామని తెలిసే ముందుగానే ఏపీవో సెలవుపై వెళ్ళి తప్పించుకున్నారని సమావేశానికి హాజరుకానంత మాత్రాన సమస్యను వదిలిపెట్టలేదని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకుని వెళ్తామని చెప్పారు. జెడ్పీటీసీ అడిగిన ప్రశ్నకు ఉపాధి హామీ సిబ్బంది తమకు ఎలాంటి సంబంధం లేదని జరిగిన సంఘటన మొత్తం ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకుని వెళ్తానని చెప్పారు. పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి.. ఎంపీపీ రానున్న సీజన్లో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అన్ని గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీపీ పొనుగోటి మౌనిక అన్నారు. ప్రజాప్రతినిధులు చెప్పిన సమస్యలను సకాలంలో పరిష్కరించాలన్నారు. చుండి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు సక్రమంగా పౌష్టికాహారం అందించడం లేదని, అంతేకాకుండా అంగన్వాడీ మెనూ పాటించడం లేదని, పిల్లలకు కోడిగుడ్లు ఇవ్వడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని సర్పంచ్ ఇరపని సతీష్ సూపర్వైజర్ దృష్టికి తెచ్చారు. అయ్యవారిపల్లి గ్రామంలో మాలకొండ విద్యుత్తు లైన్ , గ్రామంలో నుంచి కాకుండా బయటవేయాలని సర్పంచ్ దేగా వెంకటేశ్వర్లు విద్యుత్ శాఖ ఏఇ మధుబాబు ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషుబాబు, తహశీల్దార్ అమీద్, ఎంపీటీసీ సభ్యులు చౌడబోయిన యానాది, వడ్లమూడి జయమ్మ, సర్పంచ్ లు అనుమోలు అమరేశ్వరి, దేగా వెంకటేశ్వర్లు, ఇరపని సతీష్, చెన్నిబోయిన ఓబులుకొండయ్య, నత్తా వరమ్మ, నవులూరి రాజా రమేష్, వింజం వెంకటేశ్వర్లు, పంచాయితీరాజ్ ఏఇ గోపీచంద్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఇ శిరీష, పశువైద్య శాఖ డాక్టర్ పులి వంశీ , పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెన్ పవర్ ప్రకాశం బాపట్ల । నెల్లూరు

## బ్రిటిష్ తూటాలకు ఎదురొడ్డి నిలిచిన ధైర్యశాలి

# ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్**
**బాపట్ల ఆగస్టు 23**



స్ఫూర్తితో మనందరం ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రకాశం పంతులు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్రం కొరకు ఎన్నో ఉద్యమాలు నడిపిన స్వాతంత్ర సమరయోధుడుగా టంగుటూరి ప్రకాశం పంతులు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయారని జిల్లా కలెక్టర్ చెప్పారు. పేద కుటుంబంలో జన్మించిన ఆయన విద్యార్థి దశ నుంచే పోరాట పటిమను అలవర్చుకున్నారని తెలిపారు. లా విద్యను అభ్యసిస్తూనే పోరాటాలు చేశారని, తెలుగు ప్రజలను చైతన్యపరిచిన గొప్ప నాయకుడిగా ఎదిగారన్నారు. పొరుగు జిల్లాలోనే జన్మించినప్పటికీ ఉప్పు సత్యాగ్రహం, స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించారన్నారు. అలాంటి మహనీయులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తు చేసుకుని రాష్ట్ర పండుగ్గా జరపడం సంతోషదాయకమన్నారు. ఆయన ఖ్యాతిని గుర్తు చేసుకుంటూ... ఆయన ధైర్యం, స్ఫూర్తితో పరిపాలనలో ముందుకు సాగాలని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. తెలుగు ప్రజల ఖ్యాతిని మరింత ఇనుమడింప చేశారన్నారు. ఆయన సేవలకు గుర్తుగా కృష్ణా నదిపై నిర్మించిన వంతెనకు ఆనాటి ప్రభుత్వం ప్రకాశం బ్యారేజ్ గా నామకరణం చేసిందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సి హెచ్ సత్తిబాబు, ఉప కలెక్టర్ లక్ష్మీకుమారి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ విజయమ్మ, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాచర్ల గేట్ వద్ద రైల్వే రోడ్ బ్రిడ్జ్ నిర్మిస్తాం

**రైల్వేశాఖ అధికారులతో**
**సంప్రదించి స్థల నిర్ణయం చేస్తాం**
**కేంద్రంలో 'రాష్ట్రంలో కూటమి**
**ప్రభుత్వం అధికారంలో ఉంది**
**రైల్ రోడ్డు వంతెన నిర్మాణానికి**
**ముఖ్యమంత్రి సి బి ఎన్ కూడా హామీ ఇచ్చారు**
**ఇక అన్ని మంచి రోజులే**
**ఎంపీ మాగుంట 'ఎమ్మెల్యే ముత్తు ముల**









**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 23**

రైల్వే ట్రాక్ కు ఆవలి వైపు నివాసం ఉంటున్న ప్రజలకు ' అటు వైపు వెళ్లే గ్రామాల ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రైల్వే ట్రాక్ పై వంతెన నిర్మాణం చేపట్టనున్నట్లు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు ఎన్నో ఏండ్లుగా ఈ రాచర్ల గేటు విషయం లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటు పలుమార్లు తమ దృష్టికి తెచ్చారని అయితే కాలం గడిచి పోయిందని మాగుంట ఆవేదన వ్యక్తం చేస్తూ ఈప్రాంత ప్రజల చిరకాల వాంఛ నెరవేరే సమయం ఆసన్నమైనదన్నారు త్వరితగతిన ఈ వంతెన నిర్మాణం చేయిస్తామన్నారు ఇందుకోసం రైల్వే అధికారులు కూడా వచ్చారని వారితో సంప్రదించి అంచనాలు తయారుచేయించి కేంద్రప్రభుత్వం ' రైల్వేశాఖ దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరు చేస్తామని ఎంపీ మాగుంట తెలిపారు రైల్వేశాఖ గతి శక్తి ద్వారా ఈ వంతెన నిర్మాణం చేస్తుందన్నారు నిధులకు ఏ మాత్రం కొరత లేదన్నారు అయితే వంతెన రాచర్ల గేట్ వద్దన్నా? లేక గేటు కు మరి కొంత దూరం జరిపి నిర్మాణం చేయటమా? అనేది రైల్వేశాఖ అధికారులతో ఎమ్మెల్యే ఆశోక్ రెడ్డి తో సంప్రదింపులు చేస్తున్నామన్నారు ఆమేరకు రైల్వేశాఖ అధికారులతో సంప్రదించారు వారు చూపించిన మ్యాపుల ను ఎంపీ మాగుంట ' ఎమ్మెల్యే ఆశోక్ రెడ్డిలు పరిశీలించారు ఈసందర్భంగా ఎమ్మెల్యే ఆశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి కార్యక్రమాన్ని అమలుచేస్తోందని గత ఐదేండ్ల లో గ్రామల్లో పాలన భ్రష్టుపట్టిందని తిరిగి గ్రామస్వరాజ్యం వచ్చిందని గాంధీ మహాత్ముడు కన్న కలలు నిజం అయ్యా యని తెలిపారు గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు అందుకే రాష్ట్ర వ్యాపితంగా గ్రామ సభల నిర్వహిస్తున్నారని గ్రామాలను అన్నిరంగాల్లో ముందుకు నడిపించాలని లక్ష్యం తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు' ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్దిష్టమైన ప్రణాళికతో ఉన్నారన్నారు రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పంతో నిధులు కేటాయించడం జరిగిందని అశోక్ రెడ్డి పేర్కొన్నారు రాచర్ల గేట్ రైల్వే రోడ్డు వంతెన నిర్మాణానికి సి ఎం గిద్దలూరు పర్యటన లో హామీ ఇచ్చారని మాట ఇస్తే మడమ తిప్పేది లేదని ఎంపీ మాగుంట సహకారం తో వంతెన నిర్మాణ చేసి తీరుతామని చెప్పారు అధికారుల తో కలసి నేడే మాట్లాడుతున్నామని అందుకే ఎంపీ గిద్దలూరు వచ్చారని పేర్కొన్నారు ఈకార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని ఎంపీ మాగుంటను ఎమ్మెల్యే ఆశోక్ రెడ్డి కి రాచర్ల గేట్ సెంటర్లో ఘనంగా స్వాగతం పలికారు.

# స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 23**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ బాధ్యత వహిస్తున్న పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా బాపట్ల మండలం కంకటపాలెం గ్రామంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొని గ్రామాల్లో సమస్యలు పరిష్కరించి స్వర్ణ గ్రామాలు అభివృద్ధి చేయడమే ప్రభుత్వం ధ్యేయమని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ సంబంధింత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ**

చెక్ పవర్ వున్న ఏకైక నాయకుడు సర్పంచ్ అని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం సర్పంచ్ లను కేవలం ఉత్సవ విగ్రహాలు గా చూసిందన్నారు. సంపద సృష్టించి అభివృద్ధి చేయటం నారా చంద్రబాబు నాయుడు కే సాధ్యం అని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలు.. దేశంలోనే మొదటిసారి భారీ స్థాయిలో ఒకే రోజు గ్రామ సభల నిర్వహణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4,500 కోట్ల నిధులతో, 87 రకాల పనులకు ఆమోదం9 కోట్ల పని దినాలు, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పన స్వయంసమృద్ధితో పంచాయతీలు కళకళలాడాలి గ్రామాలకు ఆదాయం, అభివృద్ధి పెంచేలా ప్రణాళిక పంచాయతీల పునరుజ్జీవానికి నలుదిశలా విప్లవం. గ్రామ ప్రత్యేకతలకు బ్రాండ్ రావాలన్నదే మా ప్రభుత్వ ఉద్దేశం. సోషల్ ఆడిట్ పకడ్బందీగా చేపడతాము 'ఎన్నికల ప్రచార సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తామని మాటిచ్చాం. దాని ప్రకారమే పంచాయతీలు సుసంపన్నం కావాలనే సుదూర లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం ముందడుగు వేస్తున్నాము.. దేశంలోనే మొదటిసారిగా రాష్ట్రంలోని 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలను నిర్వహించి, గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రజలంతా కలిసి తీర్మానాలు చేయనున్నారని తెలియజేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా రూ.4,500 కోట్ల నిధులతో, 87 రకాల పనులను గ్రామాల్లో చేయనున్నామన్నారు. దీనిద్వారా మొత్తం 9 కోట్ల పనిదినాలు, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించే బృహత్తర ప్రణాళిక అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీన దేశంలో ఎన్నడూ లేనట్లుగా ఉపముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ శాఖలైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో చేయాల్సిన పనులపై చర్చించేందుకు మొత్తం 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పొదిలి ఎస్ ఐ ను కలసిన దేశం నాయకులు



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 23**

పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన వి వేమనను శుక్రవారం నాడు తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా ఎస్ ఐ వేమనను శాలువా, పూలదండతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు ఎస్ ఐ వేమనను కలసిన వారిలో రాష్ట్ర తెలుగుదేశం రైతు విభాగం కార్యదర్శి ఆవులూరి ఎల్లమంద, మండల దేశం కన్వీనర్ మేగడ ఓబుల్ రెడ్డి, పట్టణ శాఖ కన్వీనర్ ముల్లా కుద్దూస్, టి ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, వీరి శెట్టి సురేష్, ముల్లా ఖయ్యూం తదితరులు ఉన్నారు

## మాగుంటను కలసిన గునుపూడి భాస్కర్



**ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 23**

ఒంగోలు పార్లమెంటు సభ్యులు మా గుంట శ్రీనివాసరెడ్డిని శుక్రవారం నాడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా మా గుంటను గునుపూడి భాస్కర్ శాలువా తో సత్క రించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు మా గుంటను కలసిన వారిలో గునుపూడి భాస్కర్ తో పాటు ఆయన సతీమణి, మాజీ ఎంపీటీసీ మాధవి, భాస్కర్ సోదరుడు గునుపూడి మధుసూదన్ రావు తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ పథకంతో ప్రతి ఒక్కరికి భరోసా

### అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 23 :**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి కుటుంబానికి 150 రోజులు పని దినాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వారి పాలెం గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి తెలిపారు ల పాలెం మండలం యేట్రవారి పాలెం గ్రామ సచివాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు గుర్తింపులో భాగంగా గ్రామసభను నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు పని కల్పించడంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉపాధి హామీ పథకంలో పనులు గుర్తించడం జరుగుతుందని తెలిపారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పైనేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు గ్రామంలో 2024 25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద నిర్వహించాల్సిన పనులను గుర్తించి గ్రామ సర్పంచ్ ఆమోదం తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండలంలోని అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన

# గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి

### బండలాగుడు పోటీలను ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి

### ఒంగోలు జాతి గిత్తలను కాపాడుకోవాలి



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 23**

గిద్దలూరు మండలం, కొంగలవీడు గ్రామంలో శ్రీశ్రీ వినాయక గంగమ్మ పోతురాజు స్వామి వార్ల ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలను ఆయన ప్రారంభించారు . ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణ కిషోర్ ని పూలమాల శాలువా వేసి సన్మానించారు ఈసందర్భంగా కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ఒంగోలు గిత్తలను మనం కాపాడుకోవాలని అట్లే మన సంస్కృతి 'సాంప్రదాయాలను కాపాకోవాల్సి ఉందన్నారు గ్రామ దేవతల ఆరాధన గ్రామానికి ఎంతో మేలని ఆయన పేర్కొన్నారు ప్రతిగ్రామంలో గ్రామ దేవతలు ఉంటారని వారిని ఆరాధించడం మన సంప్రదాయమన్నారు ఎడ్ల పందేలు ఎంతో ఉత్సహాన్ని ఇస్తా యన్నారు అయితే ఒంగోలు జాతి గిత్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, గ్రామ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి ప్రభుత్వ కృషి ఎంతో ప్రశంసనీయం

### కుంచేపల్లి సర్పంచ్ కాంతమ్మ స్పష్టం





**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 23**

గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి ఎంతో ప్రశంసనీయమని కుంచేపల్లి గ్రామ సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ అన్నారు శుక్రవారం నాడు గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన పనుల గురించి చర్చించేందుకు గ్రామసభ నిర్వహించారు సభకు అధ్యక్షత వహించిన సర్పంచ్ కాంతమ్మ మాట్లాడుతూ పల్లె సీమలు పచ్చగా ఉన్నప్పుడే రాష్ట్ర అభివృద్ధి అన్ని విధాల సాధ్యపడుతుందని చెప్పారు అందువల్లనే రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తుందని సర్పంచ్ కాంతమ్మ చెప్పారు గ్రామాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి దక్కుతుందని ఆమె చెప్పారు గ్రామాల అభివృద్ధి తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందనే విషయాన్ని అందరూ గమనించాలన్నారు అనంతరం గ్రామాభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనుల గురించి చర్చించి అవసరమైన నిర్ణయాలను తీసుకున్నారు ఈ సమావేశంలో రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బందితోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు

# 153వ జయంతి వేడుకలు





**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 23:**

మండల కేంద్రమైన గుడ్లూరులోని వివిధ కార్యాలయాల్లో స్వాతంత్ర్య సమరయోధులు, ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 153 జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎట్టిన గ్రంథాలయంలో గ్రంధపాలకులు ఎల్.ప్రభాకర్ రెడ్డి, రెవిన్యూ కార్యాలయంలో డెప్యూటీ తహశీల్దార్ రాపూరి వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సంధర్భంగా వారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, ఆయన సేవలను కొనియాడారు. ఆంధ్రకేసరి దేశానికి చేసిన సేవలను గురించి విద్యార్థులకు తెలియజేసి, అదే స్ఫూర్తితో యువకులు ఆయన బాటలో కొనసాగాలని గ్రంధపాలకులు విద్యార్థులకు, పాఠకులకు సూచించారు. డీటీ ఆర్.వీ.ప్రసాద్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి పెరిగిన ప్రకాశం పంతులు ఎంతో కష్టపడి బారిష్టర్ చదివి స్వాతంత్రోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ఆంధ్రరాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారన్నారు. ఆయన నిస్వార్థ కర్తవ్య దీక్ష యువతరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవిన్యూ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఘన స్వాగతం పలికిన అంజూరు చక్రధర్



**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి,ఆగస్ట్ 23**

ఉమ్మడి కడప జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం మైసూరావారిపల్లి గ్రామంలో జరిగే గ్రామ సభలో పాల్గొని గ్రామపంచాయతి లకు దిశానిర్దేశం చేయడానికి శుక్రవారం విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం నందు జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ గారు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలకడం జరిగింది.

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి స్వాగతం పలికిన వినుత కోట దంపతులు



**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి,ఆగస్ట్,23**

ఉమ్మడి కడప జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, మైసూరావారిపల్లి గ్రామంలో జరిగే గ్రామ సభలో పాల్గొని దిశానిర్దేశం చేయడానికి శుక్రవారం విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం నందు జనసేన పార్టీ శ్రీ కాళహస్తి ఇంచార్జ వినుత కోట దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలకడం జరిగింది.అనంతరం గ్రామ సభలో పాల్గొన్నడానికి పవన్ కళ్యాణ్ తో వెళ్లడం జరిగింది.

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ ద్వారా ప్రతి శుక్రవారం సేవలు



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 23**

అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం ఎంవిరాజుపాలెంలోని నిరుపేద మహిళకు 10 కేజీల బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ హబీబ్ ,షేక్ బహదూర్ బాష ,షేక్ ఇబ్రహీం,ఉప్పలపాటి వెంకటేశ్వరరాజు,షేక్ జిలాని, హైదరాబాద్ వలి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీలో 200 రోజులు పని కల్పించాలని డిమాండ్




**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 23**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని దినాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం గుడ్లూరు మండల కమిటీ మండల కేంద్రంలో జరిగిన గ్రామసభలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. స్థానిక పంచాయితీ కార్యాలయంలో గ్రామసభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వారు నిర్వహించిన గ్రామసభలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏపీఓ అబ్దుల్లాకు తమ వినతిపత్రాన్ని అందజేశారు. ఉపాధిహామీ పనిదినాలు 100 రోజుల నుండి 200 రోజులకు పెంచాలని, రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, పెండింగులో ఉన్న నాలుగు వారాల బిల్లులు వెంటనే చెల్లించాలని, పని ప్రదేశంలో మంచినీళ్లు, మెడికల్ కిట్లు, పలుగు పారా, సరఫరా చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వినతిపత్రంలో పేర్కొన్నారు. అర్జీ సమర్పించిన వారిలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జీ.వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దామా కృష్ణయ్య, పాలకుర్తి నాగేశ్వరరావు, కొనిదన మాలకొండయ్య, కందుల సుబ్బయ్య, బెజవాడ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## కొండంత అండగా.. ఎమ్మెల్యే కొండయ్య ఉండగా.. గ్రామాల అభివృద్ధి చెందటం ఖాయం

### తెలుగుదేశం పార్టీ యువ నేత బక్కా శివప్రసాద్ రెడ్డి



**చీరాల, ఆగస్టు23,పెన్ పవర్**

కొండంత అండగా,చీరాల ఎమ్మె ల్యే కొండయ్య ఉండగా.,నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు అ భివృద్ధి చెందటం ఖాయమన్న ఆత్మవిశ్వాసాన్ని, తెలుగుదేశం పార్టీ యువ నేత బక్కా శివప్ర సాద్ రెడ్డి వ్యక్తం చేశారు. ము ఖ్య మంత్రి చంద్రబాబు సహ కారంతో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేర కు, చీరాల ఎమ్మెల్యే మద్దులూ రి మాలకొండయ్య సారధ్యంలో, మహాత్మా గాంధీ జాతీయ గ్రా మీణ ఉపాధి హామీ పథకం, మన పంచాయితీ – మన సాధి కారత పేరిట, చీరాల మండలం కొత్తపాలెం గ్రామ పంచాయతీ లో, గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభ ఏర్పాటు లక్ష్యాన్ని భవిష్యత్ కార్యాచరణ, గ్రామా ల అభివృద్ధి ప్రణాళికను, అధి కారులు,నాయకులు వివరించా రు. కార్యక్రమంలో కొత్తపాలెం గ్రామ కార్యదర్శి అనిల్, స్పెషల్ ఆఫీసర్ ఎం.వి.ఎన్.పవన్ కు మార్, డి.టీ.సురేష్ బాబు, తెలుగుదేశం పార్టీ యువ నేత బక్కా శివ ప్రసాద్ రెడ్డి, నంగు దినేష్ రెడ్డి, బక్కా ఉర్ల రెడ్డి, పు ల్లా శ్రీనివాస రెడ్డి, కావూరి వీరా రెడ్డి, బక్కా సతీష్ రెడ్డి, బక్కా శివకోటి రెడ్డి,ఉపాధి హామీ పథ కం ఎఫ్.ఏ జడ మన్విత, సచి వాలయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, తెలుగు దేశం, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి భరోసా ఉపాధి హామీ పథకం

### అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం



**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 23**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి కుటుంబానికి 150 రోజులు పని దినాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధ రావు తెలిపారు. శుక్రవారం స్థానిక సచివాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు గుర్తింపులో భాగంగా గ్రామసభను నిర్వహించారు ఈ సమావేశానికి మేజర్ సర్పంచి చిత్తూరు హారిక అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధ రావు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు పని కల్పించడంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉపాధి హామీ పథకంలో పనులు గుర్తించడం జరుగుతుందని తెలిపారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పైనేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు గ్రామంలో 2024 25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద నిర్వహించాల్సిన పనులను గుర్తించి గ్రామ సర్పంచ్ ఆమోదం తెలియజేశారు గ్రామాలలో సిమెంటు రహదారులు డ్రైనేజీ నిర్మాణాలు చేపడుతున్నట్లు వెల్లడించారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాసర్ రెడ్డి. డిప్యూటీ తాసిల్దార్ సాలమ్మ. గ్రామపంచాయతీ కార్యదర్శి మోహన్ రావు టిడిపి మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునెడ్డి జనసేన మండల కన్వీనర్ కేతి మురళి తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ మాబు రావికింది సుబ్బారత్నం మాజీ జడ్పిటిసి జంగిలి పిచ్చయ్య బిజెపి పార్టీ నాయకులు తంగిరాల శ్రీరామ్ రెడ్డి. అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పండుగను తలపించేలా గ్రామసభలు





**భట్టిప్రోలు పెన్ పవర్ ఆగస్టు 23**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద 2024-2025 ఆర్థిక సంవత్సరమునకు భట్టిప్రోలు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలయందు పండుగ వాతావరణాన్ని తలపించేలా ఊరు రా గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎం హనుమంతరావు అన్నారు. ఐలవరం గ్రామంలో గ్రామ సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు అధ్యక్షుడు జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం క్రింద పనిచేయుచున్న వేతన దారులకు ఈ పథకం పై అవగాహన కల్పించుట మరియు వీరి హక్కులు గురించి తెలియజేసియున్నామన్నారు. గ్రామ సభనందు ప్రస్తుతం మంజూరు కాబడిన పనులు గురించి మరియు ప్రోగ్రెస్‌లో ఉన్న పనులను గురించి తెలిపియున్నామన్నా రు. 2024-2025 ఆర్థిక సంవత్సరమునకు నూతన పనులు గుర్తించి సంబంధిత పనులు గ్రామ సభ ఆమోదము తిసుకోనుటజరుగుతుందన్నారు. సామాజిక తనిఖీ యొక్క ఆవశ్యకతను గురించి ఉపాధి కూలీలకు అవగాహన కల్పించారు. గ్రామీణ కుటుంబాలకు ఏడాదిలో కనీసం 100 రోజులువేతన ఉపాధి కల్పించడం,సుస్థిర ఆస్తుల కల్పన,పేదల జీవనోపాధులు సుస్థిర పరచడం, సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని పోతూ సమ్మిళత అభివృద్ధి మరియు పంచాయతీరాజ్ సంస్థల బలోపేతం మొదలగు విషయములు గురించి గ్రామసభనందు తెలియజేస్తున్నామన్నారు.అదేవిధంగా గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ ధారా రవి కిరణ్మయి, తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు, ఎంపీడీవో గుమ్మ చంద్రశేఖర్,భట్టిప్రోలు కార్యదర్శి కోట శ్రీనివాసరావు,దారా చెన్నయ్య,తదితర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ పడకేసింది

### మంత్రి గొట్టిపాటి రవి కుమార్

**పెన్ పవర్,ఆగస్టు 23, అద్దంకి**

జగన్ మోహన్ రెడ్డి పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ పడకేసిందని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆరోపించారు. గ్రామాల్లో అత్యవసర పరిస్థితి ఎదురైతే కనీసం బ్లీచింగ్ కూడా చల్లిన పరిస్థితి కూడా లేకుండా పోయిందన్నారు. 2014-19 కాలంలో చంద్రబాబు నాయుడు ఆదేశాలతో వీధి దీపాలని నాటి ప్రభుత్వం అమర్చితే కనీసం వాటిని నిర్వహణను పట్టించుకున్న పాపన జగన్ రెడ్డి ప్రభుత్వం పోలేదని మంత్రి రవికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మక్కె నవారిపాలెం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆద్వర్యంలో ఏర్పాటైన కూటమి ప్రభుత్వంతో గ్రామీణాభివృద్ధి నేడు కొత్తగా చిగురులు తొడుగుతున్నాయని తెలిపారు. తమ ప్రభుత్వం గ్రామీణ స్వరాజ్యానికి పెద్ద పీట వేస్తోందన్నారు.పూర్వ వైభవం కోల్పోయిన పంచాయతీ వ్యవస్థకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొత్త ఊపిర్లు ఊదుతున్నారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో చీకట్లో మగ్గిన గ్రామాలు రానున్న రోజుల్లో వెలుగులతో నిండబోతున్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లలో పంచాయతీలకు చెందాల్సిన 13వేల కోట్లు తన సొంత ఖాతాకు మళ్లించుకుని గ్రామీణాభివృద్ధికి ద్రోహం చేశాడని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆరోపించారు. 2014-19 మధ్య కాలంలో చంద్రబాబు గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కిలోమీటర్ల సీసీ రోడ్లను నిర్మించారని తెలిపారు. అయితే జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లతో ప్రజలకు నరకయాతన చూపించారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండు నెలల్లోనే గ్రామీణాభివృద్ధి కోసం 15వ ఆర్థిక సంఘం నుంచి వచ్చిన 990కోట్లు, జల్ జీవన్ మిషన్ పథకం కింద రాష్ట్ర వాటాగా 500కోట్లు మొత్తం 1,490కోట్లను గ్రామ పంచాయితీల ఖాతాలకు జమ చేశారన్నారు. రానున్న కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో 17,500కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని తెలిపారు. గ్రామాల్లో మురుగు నీటి సమస్య పరిష్కారం కోసం ఏకంగా 10వేల కిలోమీటర్ల డ్రైనేజీల నిర్మాణానికి చంద్రబాబు మార్గాన్ని సుగమం చేశారని ఆయన వివరించారు. 2014-19 మధ్య కాలంలో చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలు నిర్మిస్తే.. జగన్మోహన్ రెడ్డి వాటిని అసాంఘిక





కార్యకలాపాలకు అడ్డగా మార్చారని పేర్కొన్నారు. ఇలాంటి చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలను ప్రభుత్వం మరోసారి అక్టోబర్ నెల నుంచి అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు చేపడుతోందని మంత్రి రవికుమార్ వివరించారు . గ్రామాల్లో ప్రజలకు అవసరమైన త్రాగునీరు, మరుగుదొడ్లు, వంట గ్యాస్, విద్యుత్ వంటి సౌకర్యాలు అవసరమైన మేరకు అందించేందుకు అధికారులు తగిన ప్రణాళికలు తయారు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు.గ్రామీణ ప్రాంతాల మధ్య నుండి ప్రధాన రహదారులకు అనుసంధానం చేసే అప్రోచ్ రోడ్లను కూడా త్వరితగతిన నిర్మించేందుకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు మంత్రి రవి కుమార్ తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో



గ్రామాల్లో చెత్త ఎత్తే పరిస్థితి లేక పంచాయతీ సర్పంచులే ఇంటింటికీ తిరిగి చెత్త సేకరించే పరిస్థితులు వచ్చాయి. గ్రామ స్వరాజ్యాన్ని తెచ్చానని బీరాలు పలికే జగన్మోహన్ రెడ్డి గ్రామ పంచాయతీల ఖాతాల నుంచి దోచుకున్న నిధులపై గ్రామీణ ప్రజలకు క్షమాపణలు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు . జగన్మోహన్ రెడ్డి గ్రామ పంచాయతీలపై చూపిన వివక్షను తట్టుకోలేక వైసీపీ నుండి గెలిచిన సర్పంచులే ఆ పదవులకు దూరంగా ఉన్నారన్నారు. పంచాయతీల్లో రోడ్లు ఊడ్చేందుకు చీపుర్లు కూడా లేక సర్పంచులు అప్పులు చేసి పంచాయతీలను నిర్వహించే స్థితికి జగన్మోహన్ రెడ్డి తెచ్చాడు. అనేక మంది సర్పంచులు అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ ల కూటమి ప్రభుత్వ సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి వైపుగా వడివడిగా అడుగులు వేయడం గ్రామ సభల ద్వారా ప్రారంభం కానుందని,గ్రామాల్లోని ప్రతీ పౌరుడు విధిగా గ్రామ సభలకు హాజరయ్యి, వారికి అవసరమైన వాటిని చర్చించి వారికి కావాల్సి అభివృద్ధి పనులు పనులను చేయించుకోవాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. త్వరలోనే మక్కినవారిపాలెం గ్రామం పరిధిలో ఉన్నటువంటి ఈనాం భూములకు సంబంధించి అనుభవదారులకు పట్టాలు మంజూరు చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సుబ్బారావు, మండలంలోని అన్ని శాఖల అధికారులు, మాజీ ఎంపీపీ అట్లా చిన్న వెంకటరెడ్డి,మండల నాయకులు మాజీ జెడ్పిటిసి చింతా రామారావు, సర్పంచి ధార నాగేంద్రం, ఎంపీటీసీ పాలెపోగు రమాదేవి,తేలప్రోలు రమేష్, సర్పంచుల సంఘం అధ్యక్షులు సన్నీ బోయిన గురుబ్రహ్మం, తేళ్ల శ్రీనివాసరావు, మక్కిన జగదీష్, తదితరుల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


# ప్రజా సమస్యల పరిష్కారం కొరకే గ్రామ సభలు

### -ఎమ్మెల్యే ఆనందబాబు



**వేమూరు(భట్టిప్రోలు), పెన్ పవర్ ఆగస్టు 23:**

ప్రజా సమస్యల పరిష్కారం ధ్యేయంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని, గ్రామసభల్లో వచ్చిన సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేయడం జరుగుతుందని మాజీ మంత్రి,వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు తెలియజేశారు.శుక్రవారం వేమూరులో పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రామసభలో ఎమ్మెల్యే ఆనందబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామపంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని పంచాయితీ,ఉపాధి హామీ నిధులను దోచుకున్నారని విమర్శించారు.గత ప్రభుత్వ నిర్వాకం



మూలంగాఅన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయని అటువంటి పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని సక్రమమైన గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. గ్రామసభల ద్వారా గ్రామాభివృద్ధికి కావలసిన అంశాల గురించి చర్చించుకుని గ్రామాలను అభివృద్ధి చేసుకునే ఉద్దేశంతోనే పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గ్రామసభలు ఏర్పాటు చేసినట్లు ఆయన గుర్తు చేశారు.ఈ సందర్భంగా గ్రామసభకు వచ్చిన అర్జీలను ఆయన స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సజ్జా శ్రీలక్ష్మీ తిరుపతమ్మ, తహసిల్దారు సుశీల,ఇంచార్జ్ ఎంపీడీవో శేఖర్, జనసేన పార్టీ సమన్వయకర్త పూసా రాజేష్,పశుసంవర్ధక శాఖ జేడిఏ జనార్దన్ రావు,వివిధ శాఖల అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది,ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# పెద్ద బొమ్మలాపురంలో గ్రామంలో గ్రామసభ

### గ్రామ అభివృద్ధికి ఉపాధి హామీ



**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 23**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి కుటుంబానికి 150 రోజులు పని దినాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జిల్లా ఆర్ డబ్ల్యూ ఎస్ఎస్సీ మదర్ వలి తెలిపారు. శుక్రవారం స్థానిక సచివాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు గుర్తింపులో భాగంగా గ్రామసభను నిర్వహించారు ఈ సమావేశానికి స్పెషల్ ఆఫీసర్ ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ భ్రమరాంబ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్సీ మదర్ వలి మాట్లాడుతూ



ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు పని కల్పించడంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉపాధి హామీ పథకంలో పనులు గుర్తించడం జరుగుతుందని తెలిపారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పైనేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బిజెపి మండల కన్వీనర్ సురవరం వీరారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో 2024 25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద నిర్వహించాల్సిన పనులను గుర్తించి ఆమోదం తెలియజేశారు గ్రామాలలో సిమెంటు రహదారులు డ్రైనేజీ నిర్మాణాలు చేపడుతున్నట్లు వెల్లడించారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సంధ్య కుమారి కూటమి నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్, బాక్సులు,పెన్సిళ్లు పంపిణీ



**చీరాల, ఆగస్టు23,పెన్ పవర్**

ఎన్.ఆర్.అండ్ పి.ఎం.హైస్కూ ల్ చీరాల వాకర్స్ అసోసియేష న్ ఆధ్వర్యంలో,నిరంతరం నిర్వ హిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా,వేటపాలెం మండలం, రామాపురం రోడ్డులో,యానాది సంఘం, మండల పరిషత్ ప్రాథ మికోన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు, వాకింగ్ అసోసి యేషన్ సభ్యులు బి.ఎస్.రవి ఆర్థిక సహకారంతో, రూ.4,500/- లు విలువ గల నోట్ బుక్స్, బాక్సులు, పెన్సిళ్లు, రబ్బర్లు, స్వీట్, హాట్, బిస్కెట్ ప్యాకెట్లు, అందజేశారు. చిన్నా రులు బాగా చదువుకొని, ఉన్న త శిఖరాలు అధిరోహించాలన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ, సెక్రటరి చారుగుళ్ళ గురుప్రసాద్, అమరా వీరాంజ నేయులు, రోటరీ అసిస్టెంట్ గవ ర్నర్ దోగుపర్తి వెంకట సురేష్, రవి, భాస్కరరావు, చింతా రమే ష్, నారాయణమూర్తి, నాగేశ్వర రావు,కాటమరాజు, సుభాషిణి, భాను, హెడ్ మాస్టర్ శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు బుర్ల వెంకటేశ్వర్లు, పద్మమల్లేశ్వరరా వు, దుర్గా కుమారి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివిధ శుభకార్యాలలో పాల్గొన్న దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి








**దర్శి ,పెన్ పవర్ ఆగస్టు 23**

జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మరియు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి దర్శి నియోజకవర్గం లోని వివిధ శుభకార్యాలలో పాల్గొన్నారు. దర్శి వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి కుమార్తె వివాహానికి హాజరయ్యారు. వెంకటాపురం లోని వైఎస్ఆర్సిపి కార్యకర్త రేగుల అంజయ్య కుమార్తె వివాహానికి హాజరయ్యారు, తాళ్లూరు మండలం మాధవరం గ్రామంలోని కొనికి వారి వివాహాన్ని హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తా

**అమృతలూరు(భట్టిప్రోలు) పెన్ పవర్ ఆగస్టు 23**

మండల కేంద్రమైన అమృతలూరు గ్రామానికి తొలిసారిగా విచ్చేసిన బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ ను తెలుగుదేశం పార్టీ శ్రేణులుశుక్రవారం ఘనంగా సన్మానించారు. సార్వత్రిక ఎన్నికల పూర్తయిన అనంతరం పార్లమెంటు సమావేశాల్లో బిజీగా గడిపిన కృష్ణ ప్రసాద్ అమృతలూరు గ్రామంలో జరిగిన గ్రామ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేశారు.అనంతరం ఎంపీని మండల టిడిపి కార్యాలయంలో మండల,గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తన ఎంపీ ఫండ్స్ నుంచి గ్రామాల అభివృద్ధికి నిధులు సమకూరుస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్, అమృతలూరు మాజీ జడ్పిటిసి శరణు శేషగిరి రాజేంద్రప్రసాద్, నాయకులు కొత్తపల్లి రవీంద్రబాబు,నార్ల శ్రీనివాసరావు, పాంచాలవరం సర్పంచ్ పావులూరి హేమచంద్,మొవ్వ శ్రీనివాసరావు, మాడ్యూస్, చిలుమూరు బాబు తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు

# జయంతి ఘనంగా నిర్వహించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 23 :**
మహనీయుని జీవితం ఆదర్శంగా తీసుకొని ప్రజలకు నిజాయితీగా సేవలు అందించాలి. ఎస్పీ. ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి , ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకొని బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఎస్పి తుషార్ డూడి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం, దేశభక్తి కూడిన పోరాటం మనందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. 1872 ఆగష్టు 23 న ప్రస్తుత ప్రకాశం జిల్లా వినోదరాయునిపాలెము గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించి కష్టపడి చదువుకుని, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయినారు. ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన, గొప్ప దేశభక్తి కలిగిన వ్యక్తి యొక్క జీవిత చరిత్రను నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలి. ప్రజాస్వామ్య పునాదుల ప్రాతిపదికన దేశానికి విశేష సేవలను అందించారు. ఆయన చూపిన ధైర్యం, నిజాయితీ, నిబద్ధత మనం అందరం అనుసరించాల్సిన గొప్ప లక్షణాలు. ఆయన మార్గంలో నడుస్తూ, సమాజాన్ని మరింత మెరుగైన దిశగా తీసుకెళ్లే ప్రయత్నం చేయవలసిన బాధ్యతను మనం గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ , శ్రీనివాసరావు , ఏఆర్ డిఎస్పి – చంద్రమోహన్ , వెల్ఫేర్ ఆర్ఐ శ్రీనివాసరెడ్డి, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, ఇతర పోలీస్ అధికారులు, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# పూసలపాడులో దాయాదుల పోరు



**బేస్తవారిపేట,పెన్ పవర్ ఆగస్టు 23:**
బేస్తవారిపేట మండలం లోని పూసలపాడు గ్రామంలో ఇద్దరు దాయాదుల మధ్య పోరు జరిగింది. వివరాల్లోకి వెళితే పూసలపాడు గ్రామానికి చెందిన తండ్రి కొడుకులైన మల్లెల చిన్న వెంకటరెడ్డి,మల్లెల రమణారెడ్డి లు ఇరువురు కలసి తన పొలానికి వెళ్తున్న మల్లెల మధుసూదన్ రెడ్డి పై దాడి చేశారు. వీరి ఇరువురి దాడిలో మధుసూదన్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితున్ని ప్రాథమిక చికిత్స నిమిత్తం కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై బేస్తవారిపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పూర్తి వివరాలు పోలీసు విచారణలో తెలియాల్సి ఉంది.

## గ్రామభివృద్ధిలో కీలకం గ్రామసభలు

### సర్పంచ్ మోహనప్రియ



**పెన్‌పవర్ - ఏర్పేడు,ఆగష్టు23**
ఏర్పేడు మండలం యం.డి పుత్తూరు గ్రామంలో సర్పంచ్ మోహనప్రియ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సంబంధించి గ్రామసభ నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో గ్రామీణ మౌలిక సదుపాయాలు నీటి సంరక్షణ వ్యవసాయ అనుబంధ పనులపై గ్రామస్తులతో కలిసి చర్చించి పలురకాల పనులకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇందులో ముఖ్యంగా గ్రామంలో సిసిరోడ్ల నిర్మాణం, మిట్టఇండ్లులో అంగన్వాడి కేంద్ర నిర్మాణం, డ్రైనేజిలు, స్మశానం అభివృద్ధి పనులు,చెరువు కట్ట అభివృద్ధి,పంటకాలువుల పూడికతీత పనులతో పాటు గ్రామస్తులు కోరిన విధంగా పశువుల షెడ్డులు,గొర్రల షెడ్డులు,కోళ్ల షెడ్లు,పొలాల గట్లుపై చెట్ల పెంపకం,పొలాలలో పచ్చిగడ్డి పెంపకం,పూల తోటల పెంపకం తదితర విషయాలపై నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గౌరి,గ్రామ తెదేపా కార్యకర్తలు,పశు వైద్యాధికారి యశ్వంత్,పంచాయితీ కార్యదర్శి లోకముని,సచివాలయ సిబ్బంది,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్యామల గ్రామస్తులు పాల్గొన్నారు.

# అలింకోపరికరాలను వెంటనే పంపిణీ చేయాలి

### ఎమ్మెల్యే అశోక్ రెడ్డి దృష్టికి తెచ్చిన వికలాంగులు

**బేస్తవారిపేట,పెన్ పవర్ ఆగస్టు 23**
బేస్తవారిపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కి దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు పోలూరి వెంకట స్వామి నియోజకవర్గంలోని 4 ప్రధాన సమస్యలను వినతి పత్రం అందజేశారు. వెంకటస్వామి మాట్లాడుతూ దివ్యాంగులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గత 15 సంవత్సరముల నుండి అర్జీలు ఇస్తూనే ఉన్నామని తెలియపరిచినారు. అరత కలిగిన దివ్యాంగులకు ఇళ్ల స్థలాలను వెంటనే మంజూరు చేయాలని కోరినారు. అదేవిధంగా మానసిక దివ్యాంగుల స్కూలు ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంతంలో మానసిక దివ్యాంగులు, ఎక్కువమంది ఉన్నారని, వారికి స్కూలు సదుపాయం లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని వెంటనే ఒక పాఠశాల నిర్మించాలని అదేవిధంగా దివ్యాంగులకు ప్రతినెల మీటింగ్ పెట్టుకోవడానికి మీటింగ్ హాలు కావాలని కోరినారు. అదేవిధంగా అలింకో పరికరాలు గిద్దలూరు మార్కెట్ యార్డులో భద్రపరిచారని వాటిని పంపిణీ చేయాలని కోరగా ఎమ్మెల్యే గారు స్పందిస్తూ ఇందుకు



సంబంధించిన వాటికి తగిన నిర్ణయాలు తీసుకుంటామని తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో సిద్దయ్య, నరసింహులు, ఆనంద్, భూలక్ష్మి,ఇరిగినేని గోపాల్, తదిరులు పాల్గొన్నారు.

# పొదిలి ఎస్ ఐ ను కలసిన తెలుగుదేశం నాయకులు



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 23**
పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన వివేమనను శుక్రవారం నాడు పలువురు తెలుగుదేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా ఎస్ ఐ వేమనను శాలువా, పూలదండతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు ఎస్ ఐ వేమనను కలసిన వారిలో మాజీ జెడ్పిటిసి కాటూరి వెంకటనారాయణ బాబు, వై వెంకటేశ్వర రెడ్డి, ఉల వా గోపి, బలరాం తదితరులు ఉన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వాలి

### ఎంఇఓ-2 ఎం.గోవర్ధన్



**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 23**
విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన స్వచ్ఛమైన భోజనాన్ని రోజు అందించాలని మండల విద్యాశాఖ అధికారి-2 ఎం.గోవర్ధన్ అన్నారు. ఎంఇఓ-2 గోవర్ధన్ శుక్రవారం ఎంపీయూపిఎస్ పోట్లూరు స్కూలును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో గల పలు రికార్డులను రిజిస్టర్లను మిడ్ డే మీల్స్ ను తనిఖీ చేశారు మిడ్ డే మీల్స్ లో ఆహారాన్ని రుచి చూసి వంటవారికి పలు సూచనలు చేశారు



అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరూ ప్రతి ఒక్కరూ మధ్యాహ్న భోజనం పాఠశాలలోనే తినేలా చూడాలని ఉపాధ్యాయ సిబ్బందికి సూచించారు. పిల్లలు అందరూ తృప్తిగా, ఇష్టంగా తినేలా రుచిగా వండి, వేడిగా వడ్డించేలా చూడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులుకు సూచించారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పొట్లూరు గ్రామసభలో పాల్గొని, స్పెషల్ ఆఫీసర్ గా సందేశం ఇచ్చి, గ్రామసభ విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, సెక్రటరీ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశాలు ,సచివాలయ సిబ్బంది , ప్రజలు పాల్గొన్నారు.

# 24న చింతలపల్లి ఫీడర్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

***11 కె.వి లైన్ లో కొత్త లైన్ ఏర్పాటుకు చర్యలు.***

***ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత.***

***ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేసుకుని విద్యుత్ శాఖకు సహకరించాలి.***

***కొమరోలు ట్రాన్స్కో ఏఈ ఎం శ్రీనివాసులు.***

**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 23**



కొమరోలు మండలంలోని చింతలపల్లి ఫీడర్లో గల గ్రామాలకు ఈనెల 24వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లుగా కొమరోలు ట్రాన్స్కో శ్రీనివాసులు తెలిపారు. చింతలపల్లి ఫీడర్లోని 11 కేవీ లైన్ లో కొత్త లైన్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. అందువల్ల చింతల పల్లె, హనుమంతరాయుని పల్లె ,కూరాకు వానిపల్లె, వర్ధనపల్లె ,కొత్తపల్లి, మలికేపల్లి, ఓబులాపురం తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లుగా ఆయన చెప్పారు. కావున విద్యుత్ వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

# రైతులు ఈ క్రాప్ నమోదు చేయించుకోండి



**బేస్తవారిపేట పెన్ పవర్ ఆగస్టు 23**
బేస్తవారిపేట మండలంలోని 19 గ్రామ పంచాయతీలో రైతులు తాము పంట పొలాల్లో సాగు చేసినటువంటి పంటలకు ఈ క్రాప్ నమోదు చేయించు కోవాలని బేస్తవారిపేట మండల వ్యవసాయ అధికారిని జక్కం మెర్సీ తెలిపారు. శుక్రవారం మండలంలోని పెద్దోబినేని పల్లెలో ఈ క్రాప్ నమోదు పత్రికను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక రైతు తమ పొలాల్లో సాగు చేసి వంటి పంటలను ఈ గ్రూపును నమోదు ఈ గ్రూపు నమోదు చేయించని యెడల ప్రభుత్వము నుండి అందే అటువంటి ప్రోత్సాహకాలు రైతులకు అందే అవకాశం లేదన్నారు. గ్రామ రైతు భరోసా కేంద్రాలలోని వీ ఏ ఏ దగ్గర ఈ కాపు నమోదు చేయించుకోవాలని ఈ నమోదుకు ఆధార్ పొలం పాస్ బుక్ వారికి అందజేసి గ్రాఫ్ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని మెర్సీ కోరారు.

# మహనీయుల విగ్రహాలను పునరుద్ధరించండి



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 23**
బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ ను కోరిన వైసిపి నాయకులు బాపట్ల పట్టణం లో జి బి సి రోడ్డు విస్తరణ పనులలో భాగంగా వివిధ సెంటర్లలో ఉన్న మహనీయుల విగ్రహాలను తొలగించడానికి నాడు అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష మీటింగ్ వేసి మహనీయుల విగ్రహాలను తొలగించడానికి అనుమతి తీసుకోవడం జరిగింది. రోడ్డు పనులు పూర్తయినందున తొలగించిన ఆ మహనీయుల విగ్రహాలను పునరుద్ధరించాలని బాపట్ల పట్టణ వైసీపీ పార్టీ అధ్యక్షుడు కాగీత సుధీర్ బాబు మరియు వైసిపి నాయకులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ గారిని ఆయన కార్యాలయంలో కలసి వినతిపత్రం అందజేసినారు. ఈ కార్యక్రమంలో వైసిపి బాపట్ల మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, బాపట్ల పట్టణ వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు జోగి రాజా, బీసీ సెల్ నాయకుడు సాయిల మురళి, సీనియర్ నాయకులు కటికల యెహోషువ, గుని వినిమణి రెడ్డి, జనమాల సము తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ అధికారికి ప్రవేట్ స్కూల్లో యాజమాన్యం తమ సమస్యలను పరిగణలోకి తీసుకోండి

**కావలి పెన్ పవర్ ఆగస్టు 23**
ఆంధ్ర రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కి నెల్లూరు జిల్లా స్కూల్స్ అసోసియేషన్ తరుపున తెలియజేయుటకు. 2024-25 విద్యా సంవత్సరానికి నూతన ప్రారంభ స్కూల్స్ మరియు రెన్యువల్ స్కూల్స్ పర్మనెంట్ అఫిలియేషన్ కొరకు సంబంధిత జిల్లా విద్యా శాఖా అధికారి కి అప్లికేషన్ సమర్పించు నప్పుడు ప్రతి మేనేజ్మెంట రూపాయలు 2,500 ఫీజు చలానా రూపంలో చెల్లించవలెను. కానీలో అది 2025-26 విద్యా సంవత్సరానికి అని చూపిస్తున్నందున చలానా అమౌంట్ అకౌంట్ నుండి కట్ అయి అప్లికేషన్ కి జమ కావడం లేదు. కావున జిల్లా విద్యాశాఖ అధికారులు మరియు రాష్ట్ర విద్యాశాఖ సంబంధిత కమిషనర్లు దీనిని గమనించి, టెక్నికల్ ప్రాబ్లం అయినందున 2024- 25 గా మార్పు చేసి మరల ఆన్ లైన్ లో ఫీజు అనుమతి అయ్యేటట్టుగా ప్రోగ్రామ్‌నులో మార్చవలెను . దీనిని ప్రజా సమస్యగా భావించి త్వరగా చేసినచో ఆపిల్ చేసు కొనుటకు ఇబ్బందులు లేకుండా ఉంటుంది. నెల్లూరు జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ తరపున ఈ చిన్న టెక్నికల్ ప్రాబ్లం ను తెలియజేయు చున్నాము. దీనిని సవరణ చేయగలరని భావిస్తూ విన్నవించు కుంటున్నాము. రాష్ట్ర వ్యాప్త విద్యా మార్పులను కోరుచున్నాము.

# పొదిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 23**
స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నాడు ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ తారావాణి అధ్యక్షత వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరిముల్లా బేగ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు విద్యార్థి దశ జీవితంలో ఎంతో కీలకమైనదని, ఆ దశలో ఎటువంటి పొరపాట్లు చేసి నా, బంగారు భవిష్యత్తు అంధకారం అవుతుందని ఆయన హెచ్చరించారు విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవడం ద్వారా తమ తల్లిదండ్రుల ఆశలు ఆశయాలను సఫలం చేయాలని కరీముల్లా సూచించారు అనంతరం ఫ్రెషర్స్ డే సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ తారవాణి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరిమున్ బీబీ, అధ్యాపకులు పద్మారావు, ప్రభుత్వ ఉపాధ్యాయులు బివి రెడ్డి, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



35,26

## ఎస్ఐ మురళిని మర్యాదగాపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు

దర్శి, పెన్ పవర్ ఆగస్టు 23:
నూతనంగా బాధ్యతలు చేపట్టిన దర్శి ఎస్సై మురళిని బిజెపి





నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ మారుపాకులు శ్రీనివాస్, నాగభూషణాచారి, అమరేశ్వరరావు చెరుకూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అంగూర్ పండ్లతో అమ్మవారికి అలంకరణ



**వేటపాలెం, ఆగస్టు 23,పెన్ పవర్**
వేటపాలెం మండలం ఆణుమల్లి పేట శ్రీ మహాలక్ష్మి చెట్టు మందిరం వద్ద, శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని, మూడవ శుక్రవారం శ్రీ మహా లక్ష్మి అమ్మవారిని, అంగరంగ వైభవంగా, అంగూర్ పళ్ళతో అలంకరించారు. 32 మంది ముత్తైదువులతో సామూహిక కుంకుమ పూజ నిర్వహించా రు. కార్యక్రమంలో అర్చక స్వాములవారు,మహిళలచే శ్రీమహాలక్ష్మి అమ్మవారి సహస్ర నామాలతో కుంకుమ పూజ, లలితా సహస్రనామ పారాయ ణం చేయించారు. పూజా కార్య క్రమంలో పాల్గొన్న ముత్తైదువు లకు లక్కీ కూపన్ ద్వారా, నిర్వ హించిన లక్కీ డ్రా లో, గెలుపొం దిన మహిళకు పసుపు, కుంకు మ అందజేశారు. కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు చుండూరి రాజ్యలక్ష్మి, ప్రత్తి అ నంతలక్ష్మి, ఊటుకూరి రమా దే వి, కోమలిదేవి, కోడూరి కృష్ణ, భారతి, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితి కేంద్రాల్లో గ్రామ సభలు

### ఎంపిడిఓ హేమలత దేవి






**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు23**
గిద్దలూరు మండలంలోనీ అన్ని పంచాయితి కేంద్రాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలలో 2024 -2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో చేపట్టనున్న పనులకు సంబంధించి ఆమోదం కోసం ఈ గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామ సభల కు సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు 2024 - 2025 చేపట్టనున్న ప్రతిపాదనలకు ఆమోదం తెలియ చేయాలని ఎం పి డి ఓ హేమళతాదేవి స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకం నిధులతో వివిధ శాఖల ద్వారా చేపట్ట బోవు పనులను గ్రామ సభలో చదివి వినిపించి గ్రామ సభ ఆమోదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ' డివిజనల్ లెవెల్ పంచాయితీ అధికారి ప్రభావతి, యం.పి.డి. ఓ . హేమలత దేవి, విస్తరణ అధికారి చెన్నారావు, బి.పి.ఆర్.సి. సురేష్ అన్ని సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# దర్శి నియోజకవర్గ గ్రామ సభ లో పాల్గొన్న దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డా. గొట్టిపాటి లక్ష్మీ







**దర్శి, పేన్ పవర్ ఆగస్టు 23**
ముండ్లమూరు మండలం, పూరిమెట్ల గ్రామ సభ కార్యక్రమంలో, తాళ్లూరు మండలం, గంగవరం గ్రామ సభ కార్యక్రమం లో, దర్శి మండలం, కొత్తపల్లి గ్రామ సభ కార్యక్రమాలలో పాల్గొన్న దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి వారితోపాటు యం పి డి ఓ లు, పంచాయతీ అధికారులు, సచివాలయం అధికారులు, తదితర అధికారులు ఉన్నారు. డా,,లక్ష్మి మాట్లాడుతూ పల్లెల ప్రగతి గ్రామసభలతోనే సాధ్యం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గ్రామాల అభివృద్ధి ద్వేయంగా కూటమి ప్రభుత్వం పరుగులు తీసుకుందని డాక్టర్ లక్ష్మి వివరించారు దర్శి నియోజకవర్గంలో ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు గ్రామీణ అభివృద్ధి శాఖ మాత్యులు గ్రామసభల ఆలోచన స్ఫూర్తి దాత ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శుక్రవారం జరిగిన గ్రామసభలలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొ ని మాట్లాడారు. మన పంచాయతీ మన సాధికారికత అనే పేరుతో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. పంచాయతీలలో గ్రామాలు అభివృద్ధి పెంపొందించేందుకే ఈ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామాలలో కనీసం మౌలిక సదుపాయాలే కల్పన ధ్యేయంగా గ్రామ ప్రజలందరి అభిప్రాయాలను తీసుకొని అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లే దిశగా ఈ గ్రామ సభలో నిర్వహిస్తున్నట్లు వివరించారు గ్రామాలలో గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం లో స్థానిక సంస్థల నిధులు అన్ని దుర్వినియోగం చేసి పక్కదారి పట్టించి స్థానిక సంస్థలలో ఎలాంటి అభివృద్ధి లేకుండా చేశారు. అందుకే తిరిగి స్థానిక సంస్థల పరిపుష్టికి మన ప్రభుత్వం దృష్టి సారించింది ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గారు గ్రామీణ రోడ్లకు స్థానిక సంస్థలకు 14 వేల కోట్ల నిధులను మంజూరు చేసిన ఘనత మన ప్రభుత్వాన్నిదని వివరించారు. గ్రామాలలో తాగునీరు, రోడ్లు గ్రామాల ప్రధాన రహదారులు, లింకు రోడ్లు, డొంక రోడ్లు అభివృద్ధి చేసుకునే దిశగా చర్చ జరగాలన్నారు. డ్రైన్లు మరుగుదొడ్ల, నిర్మాణం గ్యాస్ కనెక్షన్లు, విద్యుత్ సరఫరాపై స్థానిక సంస్థల ద్వారా గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా ఈ సభలు జరగాలని ఇందులో ప్రజాస్వామ్యతంగా రాజకీయాలకు అవకాశం లేకుండా ప్రజలకు అవసరాలు తీర్చే విధంగా ఈ సభలు ఉండాలని అభిప్రాయపడ్డారు. అటు అధికారులు ఇటు ప్రజాప్రతినిధులు ప్రభుత్వం చేపట్టిన గ్రామసభల ఉద్దేశాన్ని ప్రజలకు దరిచేర్చేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధ శుద్ధితో కృషి చేయాలన్నారు. గ్రామ సభలో వచ్చే ప్రతి సమస్యను క్షుణ్ణంగా అధికారులు పరిశీలించి తక్షణం పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రామాల అభివృద్ధి ప్రాతిపదికగా సభలు జరగాలని కోరారు. వివాదాలకు రాజకీయాలకు ఈ సభలు వేదిక కాకూడదని ఆమె ఇతవు పలికారు. దర్శి నియోజకవర్గంలో గ్రామసభలలో వచ్చే ప్రతి సమస్యను ఒక నివేదికలాగా రూపొందించి ప్రణాళిక బద్ధంగా పరిష్కరించే విధంగా సమిష్టిగా కృషి చేద్దామని లక్ష్మి తెలిపారు. ప్రభుత్వం ఈ మంచి సంకల్పానికి రూపకల్పన చేయడం అభివృద్ధికి తొలి అడుగుగా చెప్పవచ్చన్నారు. దర్శి నియోజకవర్గం లో కూడా ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పన ధ్యేయంగా గ్రామసభల్లో చర్చ జరగాలని డాక్టర్ లక్ష్మి కోరారు ప్రతి గ్రామంలో సిటిజన్ నాలెడ్జ్ బోర్డులను ఏర్పాటు చేసి ప్రతి పౌరుడికి స్థానిక సంస్థల్లో వస్తున్న నిధులు ఎలా ఖర్చు చేస్తున్నారు, ఎందుకు ఖర్చు చేశారు అనే అంశాలు పొందుపరుస్తూ గ్రామ స్వరూపం అందులో ఉండాలని తెలిపారు. పారదర్శక పాలనకు గ్రామ సభలు ఒక నిదర్శనమని వివరించారు గత వైసిపి ప్రభుత్వం లో అభివృద్ధి జరగకుండా బిల్లులు పెట్టుకుని రాష్ట్రాన్ని దోచేశారు అవన్నీ ఎంక్వయిరీ చేయిస్తాం. మా మీద నమ్మకంతో కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు ఇచ్చి గెలిపించారు మా మీద ఇంకా బాధ్యత పెరిగింది. గ్రామాలు అభివృద్ధి చేయడానికి అన్నిచోట్ల ఒకేరోజు గ్రామసభలు ఏర్పాటు చేశాం మీ సమస్యలు పరిష్కారం అవటానికి ముందుకు తీసుకెళ్తామన్నారు. రాష్ట్రంలో ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో అభివృద్ధి కుంటుపడింది.

ఇప్పుడు మళ్లీ మొదటి నుంచి మొదలు పెట్టాల్సిన అవసరం ఉంది. రాష్ట్రం గత ఐదు సంవత్సరాల్లో అభివృద్ధి అట్టడుక్కి వెళ్ళిపోయింది. లక్షల కోట్లు అప్పులు చేశారు రాష్ట్రాన్ని నాశనం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి 20 సంవత్సరాలు వెనక్కి వెళ్ళింది. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తారు. బాధ్యతతో పనిచేచి గ్రామాలను అభివృద్ధి చేస్తాం. ముండ్లమూరు మండలం, పూరిమెట్ల గ్రామ సభ కార్యక్రమం లో పాల్గొన్న దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డా,,గొట్టిపాటి లక్ష్మి,వారితోపాటు ఎన్ ఆర్ జె సి, పి డి వెంకటరమణ గారు, %ఖఆఈం% జనార్దన్ రావు గారు తదితర అధికారులు మరియు గ్రామ సర్పంచ్ రామాంజి, ముండ్లమూరు మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు ఉన్నారు. తాళ్లూరు మండలం, గంగవరం గ్రామ సభ కార్యక్రమం లో డా,, గొట్టిపాటి లక్ష్మి వారితోపాటు నే యం పి డి ఓ కీర్తి ,యం పి పి తనికొండ శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శి, తదితర అధికారులు మరియు గ్రామ సర్పంచ్ నాగమణి, మండల పార్టీ అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు రామలక్ష్మయ్య, మండలం లోని వివిధ హోదాల్లో ఉన్న సీనియర్ నాయకులు ఉన్నారు. దర్శి మండలం, కొత్తపల్లి గ్రామ సభ కార్యక్రమాలలో డా,,గొట్టిపాటి లక్ష్మి వారితోపాటు యం పి డి ఓ కుసుమ కుమారి గారు, సి డి పి ఓ భారతి , ఎ పి ఓ తదితర పంచాయతీ అధికారులు, సచివాలయం సిబ్బంది మరియు గ్రామ సర్పంచ్ బట్టు రాము యాదవ్, టిడిపి సీనియర్ నాయకుడు గొర్రె సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు అంబటి గోవిందరెడ్డి తదితర నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

### బెస్తవారిపేట గ్రామ సభలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**బెస్తవారిపేట, పెన్ పవర్ ఆగస్టు 23:**
రాష్ట్ర వ్యాప్తంగా ఎన్డీయే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గ్రామ సభలలో భాగంగా గిద్దలూరు నియోజకవర్గంలోని బెస్తవారిపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గోన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారమే ప్రతీ కార్యక్రమాన్ని అమలు చేస్తూ వస్తుందని గ్రామాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఎన్డీయే ప్రభుత్వం రాష్టంలోని ప్రతీ నియోజకవర్గానికి రూ.15 కోట్లు మంజూరు చేయటం జరిగిందని, గ్రామాలను అన్నీ రంగాలలో ముందుకు నడిపించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కంకణం కట్టుకున్నారని గత ప్రభుత్వం గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేస్తే, గ్రామాలను అభివృద్ధి చేస్తేనే గ్రామ స్వరాజ్యం సాధ్యమని ఎన్డీయే ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు.. బేస్తవారిపేట పంచాయతీలోని ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో ఎమ్మెల్యే తెలియచేయగా వాటిని వెంటనే పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బెస్తవారిపేట ఎంపీడీవో పార్వతి,బెస్తవారిపేట పంచాయతీ



సెక్రటరీ నరేంద్ర, ఎంపీపీ ఓసురా రెడ్డి, జడ్పీటీసీ వెంకటరాజయ్య, మండల ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు, ప్రజలు పాల్గోన్నారు.

# గ్రామీణ సమస్యల పరిష్కార దిశగా గ్రామసభలు

# తొట్టంబేడు మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు

### కొణతనేరి గ్రామ సభలో పాల్గొన్న మురళి నాయుడు





**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి, ఆగస్టు 23**
తొట్టంబేడు మండలంలోని కొణతనేరి పంచాయతీలో సర్పంచ్ గాలి బాలాజీ నాయుడు అధ్యక్షతన గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం కింద ఉపాధి హామీ కులిలకు లబ్ధి చేకూర్చడం కోసం గ్రామసభలు ఏర్పాటు జరిగిందని అందులో భాగంగా కొణతనేరి గ్రామంలో నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న సమస్యలను గుర్తించడం కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గ్రామ సభలో ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో స్తానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సహాయ సహకారంతో కలిసికట్టుగా పనిచేసి మండలంలో ఉన్న గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. అదేవిధంగా కొణతనేరి పంచాయతీలో ఉన్న పలు సమస్యలను గుర్తించి పరిష్కరించడం జరుగుతుందని మురళి నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా యువ మొర్చా రాష్ట్ర కార్యదర్శి యస్వీ రమణ,మండల అధ్యక్షుడు కృష్ణయ్య, జనసేన నాయకులు కొట్టె సాయి,మాదవమహేష్,రాజా,మాజీ సర్పంచ్ హరి నాయుడు, మండలశాఖ అధికారులు,తెదేపా, భాజాపా, జనసేన నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డిఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన దర్శి బిజెపి నాయకులు





**దర్శి ,పెన్ పవర్ ,ఆగస్టు 23**
దర్శి డిఎస్పి బి.లక్ష్మీనారాయణ ను మర్యాదపూర్వకల దర్శి బిజెపి నాయకులు, డీఎస్పీ లక్ష్మీనారాయణ కు పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వి .అమరేశ్వరరావు, చెరుకూరి అనిల్ కుమార్ ,కనితి నాగభూషణం చారి తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా పనిచేద్దాం

-గ్రామ స్వరాజ్యానికి బాటలు వేద్దాం.

- సోమరౌతు అనురాధ.




**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 23:**
అభివృద్ధికి పట్టుకొమ్మలు పల్లె సీమలు,అలాంటి పల్లెలు పచ్చగా ఉన్ననాడే రాష్ట్రం అభివృద్ధి పథాన పయనిస్తుందనే సంకల్పించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే గ్రామ స్వరాజ్యానికి బాటలు వేద్దామని జనసేన పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల ఆమోదం కొరకు శుక్రవారము వేమూరు మండలం కుచ్చెళ్ళపాడు గ్రామ పంచాయితీ లో నిర్వహించిన గ్రామ సభకు గ్రామ సర్పంచ్ గాజుల బుల్లిబాబు అధ్యక్షత వహించారు. అనురాధ మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. ఏకకాలంలో ఇన్ని గ్రామసభలు నిర్వహించడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి అని, అధికారులు అరులైన ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని ఆమె సూచించారు. అదేవిధంగా మండల పరిధిలో ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో శేఖర్, పంచాయతీ కార్యదర్శి సాదిక్, ఫీల్డ్ అసిస్టెంట్ పరిశుద్ధ రావు,తెలుగుదేశం పార్టీ నాయకులు రమేష్, తాడికొండ సుధీర్, జనసేన పార్టీ నాయకులు తిరుమల రావు,గాజుల గోపి, రామ్ పవన్, తాడికొండ వెంకటేశ్వరరావు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు,తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు, ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టండి

## ఉపాధి హామీ పథకం గ్రామ సభలో జడ్పిటిసి వెంకట నాయుడు







కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 23

ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులలో రైతులకు, ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టాలని కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు కోరారు. శుక్రవారం కొమరోలులోని గ్రామ సచివాలయాల ప్రాంగణంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టనున్న పనులకు ఆమోదం పొందేందుకు గ్రామసభ నిర్వహించారు. ఆ సభకు కొమరోలు ఈ ఓ ఆర్ డి కొమరోలు గ్రామపంచాయతీ ఇన్చార్జి కార్యదర్శి ఆదం షఫీ అధ్యక్షత వహించగా, జడ్పిటిసి సభ్యులు వెంకట నాయుడు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, కొమరోలు ఎంపీటీసీలు షేక్ సుభాని, ఎన్ తిరుపతి రాజు, కొమరోలు సర్పంచ్ దండు శశికళ, ఏపీఓ మహాలక్ష్మి దేవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా జడ్పిటిసి వెంకట నాయుడు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనుల ద్వారా చెరువుల అభివృద్ధికి అవసరమైన పనులు చేపట్టాలని, చెరువులలో ముళ్లపొదలు పెరిగి చెరువులు పూడిపోయి ఉన్నాయని ,అందువల్ల ముళ్ళపొదలను తొలగించాలని ఆయన కోరారు. పంట కాలువల మరమ్మతులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అంతర్గత రోడ్లు, గ్రామాలలో సిసి రోడ్లు మురికి కాలువల నిర్మాణాలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పంచాయతీ అధికారులను కోరారు. పశు సంవర్ధక శాఖ ద్వారా లబ్ధిదారులకు 90 శాతం సబ్సిడీపై గేదెల పెంపకం, షెడ్ ల ఏర్పాటు తదితర వాటికి నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని ఆయన అధికారులను కోరారు. సర్పంచి దండు శశికళ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజలకు ఉపయోగపడే పనులను చేపట్టి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు. ఏపీ ఓ మహాలక్ష్మి దేవి మాట్లాడుతూ జాబ్ కార్డు గల కూలీలకు సంవత్సరానికి వంద రోజుల పని దినాలను కల్పిస్తున్నామని, వేతనాలు కూడా సకాలంలో చెల్లిస్తున్నామని ,15 రోజుల్లోగా వేతనాలు చెల్లించలేని ఎడల వారికి వడ్డీతో సహా వేతనాలు అందిస్తామన్నారు. ఉపాధి హామీ పథకం పనులు జరిగే ప్రదేశాలలో గతంలో ప్రభుత్వపరంగా తాగునీరు, పసిపిల్లల కొరకు నీడ సౌకర్యం కల్పించే వాళ్ళమని, అయితే మారిన విధానాల వల్ల కూలీలే తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసుకోగలిగితే అందు సంబంధించిన ఖర్చు చెల్లిస్తామని ఆమె చెప్పారు. స్త్రీ పురుష బేధం లేకుండా అందరికీ సమాన వేతనాలు చెల్లిస్తున్నామని ఆమె చెప్పారు. కొమరోలు లో మురికి కాలువల పరిస్థితి అధ్వానంగా ఉన్నదని ,నీటి సరఫరా కూడా సక్రమంగా జరగడం లేదని, పలు వీధులలో వీధిలైట్లు వెలగడం లేదని దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అందువల్ల ప్రజలకు సౌకర్యం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, ఎంపీటీసీలు సుభాని, తిరుపతి రాజు, ఈ ఓ ఆది ఆదం షఫీ ని కోరారు. ఆ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, సచివాలయ కార్యదర్శులు స్వర్ణలత, శ్రీనివాసులు, వీఆర్వోలు రమణారావు ,నాయబ్ రసూల్, పాండు, గ్రామ సచివాలయాల సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మర్యాదపూర్వ కలిసిన యారవ శ్రీనివాసులు





పెన్ పవర్ పామూరు ఆగస్టు 23

సి, ఎస్, పురం గ్రామ సభలో నందు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమం, దివ్యాంగుల, సీనియర్ సిటిజన్స్ సంక్షేమం మరియు సచివాలయం గ్రామ వాలంటీర్ల శాఖ మంత్రివర్యులుగా డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి కి మర్యాదపూర్వకంగా కలిసిన యారవ శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో యారవ శ్రీనివాసులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కలకత్తాలో డాక్టర్ పై అత్యాచారం

### హత్య జరిగిన సంఘటనకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ






గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 23

గిద్దలూరులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శేషశయన రెడ్డి ఆధ్వర్యంలో కలకత్తాలో జరిగిన జూనియర్ డాక్టర్ అత్యాచారం ' హత్య జరిగిన సంఘటన పై నిరసనగా ర్యాలీ నిర్వహించి గాంధీ బొమ్మ సెంటర్లో మహాత్మ గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. కలకత్తాలో ట్రైనీ వైద్యురాలిపై అత్యాచారం ఘటనను ప్రతి ఒక్కరూ ఖండించాలని, డాక్టర్ల వృత్తి ఎంతో విలువైనదని కరోనా సమయంలో డాక్టర్లు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రాణాలను కాపాడారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు పని ప్రదేశాల్లో భద్రత కల్పించే చర్యలు చేపట్టాలని అత్యాచారం హత్య చేసిన కేసుపై త్వరగా దర్యాప్తు జరిపించి వీటిలో ప్రేమేయం ఉన్న ప్రతి ఒక్కరికి కఠినంగా శిక్షించాలని మహిళలకు రక్షణ కల్పించి ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని వైద్యులకు, తగు రక్షణ కల్పించాలని,ఈ విషయంపై సుప్రీంకోర్టు సుమోటోగా కేసు నమోదు చేసిందని శేషశయన రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు లాయర్లు, డాక్టర్లు పాల్గొన్నాను.

## మారెళ్ళ వెంకటేశ్వర్లు

# 21వ వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు..

ఒంగోలు,పెన్ పవర్,ఆగస్టు,23.

మారెళ్ళ వెంకటేశ్వర్లు 21వ వర్ధంతి సందర్భంగా ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయం లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మారెళ్ళ వివేకానంద మాట్లాడుతూ మా తండ్రి మారెళ్ళ వెంకటేశ్వర్లు గారిని స్మరించుకుంటూ గత 20 సంవత్సరాలు నుంచి సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకుంటున్నామని,శుక్రవారం శివం శరణాలయంలో వృద్ధులకు మూడు పూటలా భోజనం ఏర్పాటు చేశామని,బలరాం కాలనీలో ఉషోదయ వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు నూతన వస్త్రాలుతో పాటు పండ్లు,కాయలు పంపిణీ చేశామని తెలిపారు.మీ కుటుంబాల్లో ముఖ్యమైన రోజుల్లో ఆడంబరాలకు పోకుండా ఇలా సమాజ సేవ చేయడం ఆదర్శనీయం అన్నారు.ఆకలి గొన్నవారికి పట్టెడన్నం పెట్టి వారి కళ్ళల్లో ఆనందం చూడటం ఎనలేని సంతోషాన్ని ఇస్తుందన్నారు.శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి శివం శరణాలు స్థాపించి వృద్ధులకు ఆశ్రయం కల్పించి నగరంలో ప్రతిరోజు అనాధలకు అన్నదానం ఏర్పాటు చేయడం మానవత్వంతో కూడుకున్న మంచిపని వారికి ఆర్థికంగా అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ మాట్లాడుతూ మారెళ్ళ వెంకటేశ్వర్లు గొప్ప మానవతా వాది అని ఆయన మానవత్వంతో పేదలకు సహకారం అందించేవారని వారి



కుటుంబంలో ముఖ్యమైన రోజుల్లో సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకొని పేదలకు ఆర్థికంగా అండగా ఉండి పదిమందికి ఆదర్శంగా మారెళ్ళ వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు నిలిచారని కొనియాడారు.ఈ సందర్భంగా మాత శిశు వైద్యశాల మరియు రిమ్స్ ఆస్పత్రి వచ్చు రోగులకు తోపాటు ఒంగోలు నగరంలో 300 మంది అనాధలకు యాచకులకు పౌష్టిక ఆహారంతో కూడిన భోజనం మారెళ్ళ వెంకటేశ్వర్లు వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేయడం గొప్పవిషయం అన్నారు.ఈ సేవ కార్యక్రమంలో మారెళ్ళ వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు వివేకానంద – సుబ్బమ్మ సుబ్బారావు– రాజేశ్వరితో పాటు వెంకటేశ్వర్లు,మన్నం గాంధీ,నత్తల శ్రీనివాసరావు,దివ్య,అవిశా హరీష్ శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## గోవుల సంరక్షణ కొరకు అన్ని చర్యలు తీసుకుంటాం



గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 23




అక్రమంగా కోతకు తరలిస్తుండగా పట్టుకున్న గోవులు, కోడె దూడల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని పివి రమేష్ రెడ్డి , డాక్టర్ జె వి నారాయణ సంయుక్తంగా తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డులో గోవులకు 500 కట్టల పశుగ్రాసం, నీరు తాగేందుకు తొట్లు, ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గాయపడిన పశువులకు పశు సంవర్ధక శాఖ అధికారుల సహకారంతో చికిత్స నిర్వహించినట్లు తెలిపారు. గోవుల సంరక్షణ కొరకు ప్రత్యేకంగా పశుపోషకులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గోసంరక్షణ కొరకు పశుగ్రాసం , ఆర్థిక సహకారం అందజేయాలని కోరారు. గిద్దలూరు నియోజకవర్గ దేవాలయాల సమన్వయ కమిటీ, ఆర్ ఎస్ ఎస్, సమరసతా సేవా ఫౌండేషన్, బిజెపి హిందూ సంఘాల నాయకులు సంయుక్తంగా గోవుల సంరక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# పల్లె పల్లెకు ప్రగతే ప్రభుత్వ ధ్యేయం

### స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దుతాం -సమన్వయంతో పల్లెల అభివృద్ధికి బాటలు

### గ్రామ స్వరాజ్యం దిశగా పంచాయతీలు -గ్రామాల సుస్థిర అభివృద్ధికి ప్రభుత్వం అడుగులు







బెల్లంకొండ ఆగస్టు 23 పెన్ పవర్ ప్రతినిధి

రాష్ట్రంలో కుప్పకూలిన పంచాయతీరాజ్ వ్యవస్థకు జవసత్వాలు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలకు శ్రీకారం చుట్టిందని,పల్లె పల్లెకు ప్రగతి శోభే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ సభలలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని బెల్లంకొండ గ్రామానికి మండల స్పెషల్ ఆఫీసర్ వరలక్ష్మి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి గ్రామానికి వెలుగులు పంచాలనే లక్ష్యంతో పటిష్ట ప్రణాళికలతో అధికారంలోకి వచ్చిన వెంటనే పల్లె సీమలను ప్రగతి బాట పట్టించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు.పంచాయతీల పునరుజ్జీవానికి నలుదిశలా విప్లవానికి నాంది పలికామన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ లు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామ సభలకు శ్రీకారం చుట్టారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు పి ఎస్ కే మస్తాన్ షరీఫ్ పేర్కొన్నారు. పంచాయతీ వ్యవస్థలను బలోపేతం చేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4,500 కోట్ల నిధులతో, 87 రకాల పనులకు ఆమోదం తెలిపారని గ్రామ సర్పంచ్ జ్యోతి సముద్రం వివరించారు. 9 కోట్ల పని దినాలు, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పన అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ వరలక్ష్మి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు పీఎస్ కె మస్తాన్ షరీఫ్ , గ్రామ సర్పంచ్ జ్యోతి సముద్రం, ఏపీఓ కోటమ్మ , గ్రామ సెక్రెటరీ గిరి రెడ్డి , ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, ఏఎన్ఎం మధులత,ఆశ వర్కర్లు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పండగను తలపిస్తున్న గ్రామ సభ





పెన్ పవర్ పామూరు ఆగస్టు 23

ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 1326 గ్రామపంచాయతీలకు ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించడం అనేది రాష్ట్ర చరిత్రలో ఇదే మొదటిసారి కావడం విశేషం. అందులో భాగంగా పామూరు స్థానిక పంచాయతీ కార్యాలయం నందు శుక్రవారం ,ఈవో బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన గ్రామ సభ కార్యక్రమం నిర్వహించినారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు సర్పంచ్ అల్లూరి రాగమ్మ ,టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు కాబోయే ఏఎంసి చైర్మన్ యారవ శ్రీనివాసులు, బిజెపి రమణయ్య ,బొల్లా నరసింహారావు, హాజరైనారు. అనంతరం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పామూరు పట్టణానికి సీసీ రోడ్డుకి డ్రైనేజ్ కాలువలకు. నిధులు కేటాయించాలని కనిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే ముక్కు.ఉగ్ర నరసింహ రెడ్డికి తెలియజేసినారు. గ్రామ సభ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉప్పలపాటి హరిబాబు, డివి మనోహర్, పిడుగు శీను , టిడిపి యువ నాయకుడు పందిటి హరీష్, గౌస్ బాషా ,పత్తు మస్తాన్, మరియు వార్డు సభ్యులు ఇర్రి కృష్ణారెడ్డి, గుత్తి మహేష్, ఇస్మాయిల్, నాయిబ్ రసూల్, మస్తాన్, రహీముల్లా, సందాని, పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలతో

## శ్రీకాళహస్తి నుండీ కరకంబాడీ మీదుగా తిరుపతి కి పల్లె వెలుగు సర్వీస్

పెన్ పవర్ – శ్రీ కాళహస్తి,ఆగస్టు 23







శ్రీకాళహస్తి నుంచి కరకంబాడి మీదుగా పల్లె వెలుగు సర్వీస్ ను ప్రారంభం చేసే దిశగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలతో శ్రీకాళహస్తి డిపో మేనేజర్ కరకంబాడి మీదుగా పల్లె వెలుగు సర్వీస్ ప్రారంభించారు. కళాశాల విద్యార్థుల కొసం తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు యం సుబ్బయ్య స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కు విజ్ఞప్తి చేయడంతో ఎమ్మెల్యే సత్వరం చరవాణిలో తిరుపతి ఆర్ ఎమ్ కు తెలియజేసారు. స్పందించిన ఆర్ ఎమ్ చెంగల్ రెడ్డి తిరుపతి పార్లమెంటు ఎస్టీ సెల్ అధ్యక్షుడు నందం సుబ్బయ్య ద్వారా శ్రీకాళహస్తి డిపో మేనేజర్ రాజవర్ధన్ రెడ్డి కు బస్సు సర్వీసు కోసం సమాచారం అందించడం జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే బస్సు సర్వీస్ ను శ్రీకాళహస్తి నుండి కరకంబాడి మీదుగా అందుబాటులో ఉండే విధంగా విద్యార్థులకు బస్సు సర్వీసు కల్పించాలని అదేశాల జారీచేయడంతో శ్రీ కాళహస్తి డిపో మేనేజర్ వెంటనే రోడ్డు మ్యాప్ ను పరిశీలించి శుక్రవారం బస్సు సర్వీసు ప్రారంభించడం జరిగింది. ప్రతి రోజు ఉదయం 7.00 గంటలకు శ్రీకాళహస్తి ఆర్.టి.సి.డిపోనుండి బస్సు బయలుదేరుతుందని డిపో మెనజర్ రాజవర్ధన్ రెడ్డి తెలిపారు.కరకంబాడి పరిసర కాలేజీలలో చేదివే విద్యార్థులు ఈ బస్సు సర్వీసును ఉపయోగించుకోవాలని అయన కోరారు. ఈ కార్యక్రమములోపాల్గోన్న టీడీపీ రాష్ట్ర మైనార్టీ కార్య నిర్వాహక కార్యధర్శీ షాకీర్ ఆలీ, తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు యం సుబ్బయ్య, విద్యార్థులు పాల్గోని విజయవంతం చేసారు.

## అన్నక్యాంటీన్ కు 1,05,580/- విరాళాలు







వేటపాలెం, ఆగస్టు 23,పెన్ పవర్

చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య పిలుపు మేరకు, అన్నక్యాంటీన్ కు 1,05,580/- విరాళాలను, వేటపాలెం దాతలు స్వచ్ఛందం గా అందజేశారు.ఆర్యవైశ్య ప్ర ముఖులు, యువనేత దోగిపర్తి బాలకృష్ణ ఆధ్వర్యంలో, ఏర్పా టు చేసిన కార్యక్రమంలో, వేట పాలెం ఆర్య వైశ్య ప్రముఖులు ప్రత్తి ముత్తు కుమరన్ రు.50,116/-లు, సరళా దేవి వైఫ్ ఆఫ్ పాతినేని సుధాకర్ రు.25,116/-లు ఆర్య వైశ్య ప్రము ఖులు, యువ నేత దోగిపర్తి బాల కృష్ణ 10,116/-లు, చల్లా రెడ్డి పాలెం తెలుగుదేశం పార్టీ గ్రామపార్టీ అధ్యక్షులు కీర్తి పూర్ణ చంద్రరావు రు.10,116/-లు, బుర్ల సాంబశివరావు రు.10,116/-లు విరాళాలను, అన్న క్యాంటిన్ నిర్వహణ కు తమ వంతు సహకారంగా, ఎమ్మెల్యే కొండయ్య కు అందజేశారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# భారత్ అంతరిక్షంలో అద్భుతాలు సృష్టిస్తోంది

**బాపట్ల జిల్లా డీఈవో కె.నారాయణ రావు**




**చీరాల/బాపట్ల,పెన్ పవర్, ఆగస్టు 23**

భారత్ అంతరిక్షంలో అద్భుతా లు సృష్టిస్తోందని, బాపట్ల జిల్లా డీఈవో కె.నారాయణరావు అ న్నారు. జాతీయ అంతరిక్ష దినో త్సవాన్ని పురస్కరించుకొని, వి ద్యార్థినీ, విద్యార్థులకు శుక్రవా రం బాపట్ల సరస్వతి మెమోరి యల్ ప్రభుత్వ బాలికోన్నత పా ఠశాలలో బాపట్ల జిల్లా స్థాయి క్విజ్, వ్యాస రచన పోటీలు నిర్వహించగా, విజేతలకు బ హుమతులు అందజేసే కార్య క్రమం డీ.ఈ.వో. ఛాంబర్ లో జరిగింది. ఈ సందర్భంగా డి.ఇ. ఓ.మాట్లాడుతూ, అరుదైన విజ యాలు అందుకుని, సరికొత్త ల క్ష్యాలతో ఇస్రో దూసుకెళ్తోంద న్నారు. ఏడాది క్రితం సరిగ్గా ఇ దే రోజున, చంద్రయాన్ -3 ప్ర యోగంతో, భారత అంతరిక్ష రంగం మరో మైలురాయిని చే రుకుందని, ఈ సందర్భంగా ప్ర ధాని మోడీ ఆగస్టు 23 ని, అం తరిక్ష దినోత్సవంగా ప్రకటించ డం చాలా ముదావహం అన్నా రు.విద్యార్థినీ,విద్యార్థులు శాస్త్ర వేత్తల జీవితచరిత్రలను చదివి, స్ఫూర్తి పొందాలన్నారు. అనం తరం గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రశంసా పత్రాల ను డీఈవో అందజేశారు. బాప ట్ల ఉపవిద్యాశాఖాధికారి జి.వెం కటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, సైన్స్ జిల్లా కో- ఆర్డినేటర్ పవని భాను చం ద్రమూర్తి,టి.కోటేశ్వరావు తదిత రులుపోటీలనిపర్యవేక్షించారు.

**: విజేతల వివరాలు ఇవే...:** క్విజ్ పోటీల్లో చీరాల ఈపూరు పాలెం బాలుర ఉన్నత పాఠశా ల ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, బాపట్ల మునిసిపల్ హైస్కూల్ ద్వితీయ స్థానంలో ను, చెరుకు పల్లి మండలం గుళ్ళాపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ తృతీయ స్థానంలో నిలిచాయి. వ్యాసరచనలో ప్ర భుత్వబాలికల ఉన్నత పాఠ శాల కి చెందిన షేక్ జహురా, మునిసిపల్ హైస్కూల్ కి చెంది న షేక్ జాను, చెరువు జమ్ముల పాలెం జడ్పి హైస్కూల్ కి చెంది న కె.సుప్రజ వరుసగా ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలు పొందారు.

# అత్యంత ఘనంగా సరస్వతి దేవి విగ్రహావిష్కరణ







**వేటపాలెం, ఆగస్టు 23,పెన్ పవర్**

వేటపాలెంలోని చేనేత పురి ఎంపియుపి పాఠశాల నందు, దోగిపర్తి బాలకృష్ణ, వాసవి క్లబ్స్ వారి ఆధ్వర్యంలో, సరస్వతి దేవి విగ్రహావిష్కరణ, చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ట్రెజరర్ శిద్ధా సూర్యప్రకాష్ రావు ల చేతుల మీదగా, అత్యంత ఘనంగా జరిగింది. కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య , వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ట్రెజరర్ శిద్ధా సూర్యప్రకాష్ రావు, ఐఇసి ఆఫీసర్స్ కనమర్లపూడి హరి ప్రసాద్ రావు, వూటుకూరి బాల వెంకట సత్యనారాయణ, వి 205ఏ గవర్నర్ పేర్ల సత్యనారాయణ, ఐపీసీ లు దోగుపర్తి బాలకృష్ణ, చుండూరి సురేష్, తమ్మన పవన్ క్యాబినెట్ వైస్ గవర్నర్ కొణిజేటి రఘు, డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ చుండూరి గాయత్రి, ఆర్ సి నంబూరి అనురాధ, వాసవి క్లబ్ వేటపాలెం ప్రెసిడెంట్ శెనగపల్లి కృష్ణ మోహన్ రావు, ప్రత్తి నాగలక్ష్మి, వాసవి క్లబ్ సభ్యులు ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆంగ్లేయుల తుపాకీగుళ్ళకు గుండె చూపిన ధైర్యశాలి టంగుటూరి ప్రకాశం పంతులు

**అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు జయంతోత్సవం.**

**ప్రకాశం జిల్లాలోని వినోద రాయునిపాలెంలో జన్మించిన ప్రకాశం పంతులు -దేశానికి రాష్ట్రానికి టంగుటూరి చేసిన సేవలు మరువరానివి**

**టంగుటూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన హెచ్ఎం దాసరి గురుస్వామి, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ స్వర్ణ ప్రవీణ్, పాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు.**







**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 23**

స్వాతంత్ర సమరంలో ఆంగ్లేయులకు పార్టీలకు గుండె చూపి కాల్చుకోండిరా అంటూ ఎదురొడ్డి నిలిచిన ధీరశాలి ప్రకాశం పంతులు అని కొమరోలు మండలం అలిగినగరంలోని మునుగునూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి పేర్కొన్నారు. శుక్రవారం ఆ పాఠశాలలో స్వాతంత్ర సమరయోధులు టంగుటూరి ప్రకాశం పంతులు జయంతోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు ఆ సందర్భంగా టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటాని హెచ్ఎం దాసరి గురుస్వామి ,ఆ పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షుడు స్వర్ణ ప్రవీణ్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించగా, విద్యార్థులు ప్రకాశం పంతులు చిత్రపటంపై పూల వర్షం కురిపించారు. ఆ సందర్భంగా గురు స్వామి మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలోని వినోదరాయునిపాలెంలో జన్మించిన ప్రకాశం పంతులు విద్యావేత్తగా ,స్వాతంత్ర సమరయోధులుగా, సమాజ ఉద్ధారకునిగా పేరు ప్రేక్షకులు పొందారని పేర్కొన్నారు. లండన్ లో బారిష్టర్ కోర్స్ పూర్తి చేసి మద్రాస్ హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ కు తొలి ముఖ్యమంత్రిగా పనిచేసి రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర సమరంలో బ్రిటిష్ వాళ్ళ తుపాకులకు గుండె చూపి కాల్చుకోండిరా అంటూ ధైర్య సాహసాలు చూపిన గొప్ప యోధుడని ప్రకాశం పంతులు ధైర్యసహసాలను వివరించారు. నేటి విద్యార్థులు కూడా ప్రకాశం పంతులు చూపిన బాటను నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని గురు స్వామి కోరారు. ప్రకాశం పంతులు ప్రకాశం జిల్లాలో జన్మించడం ప్రకాశం జిల్లాకు గర్వకారణం అని పేర్కొన్నారు. ప్రకాశం పంతులు దేశానికి ,మన రాష్ట్రానికి చేసిన సేవలకు గుర్తింపుగా ఒంగోలు జిల్లాకు ప్రకాశం జిల్లా అని, కృష్ణా నదిపై నిర్మించిన బ్యారేజీకి ప్రకాశం బ్యారేజీ అని నామకరణం చేశారని ఆయన వివరించారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, చంద్రమోహన్, సుజాత, గురువయ్య, శివరాం ,ప్రకాశరావు, సిబ్బంది బాలాజీ ,రసూల్ బి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి పట్ల ప్రభుత్వ కృషి ఎంతో ప్రశంసనీయం

***బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి స్పష్టం***




**పొదిలి, 10 పవర్ ఆగస్టు 23**

గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి ఎంతో ప్రశంసనీయమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత బెల్లంకొండ విజయలక్ష్మి అన్నారు శుక్రవారం నాడు మండలంలోని ఓబులక్కపల్లి గ్రామంలో జరిగిన మన పంచాయితీ, మన సాధికారత గ్రామసభకు ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు సభకు గ్రామ సర్పంచ్ ఆవుల వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పంతో, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల కృషి వల్ల గ్రామాల అభివృద్ధి కోసం గ్రామసభలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు గ్రామాల అభివృద్ధి కోసం ఆయా గ్రామస్తుల సహకారంతో, ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం వల్ల పల్లె సీమలు అభివృద్ధి చెందుతాయని ఆమె అన్నారు పల్లె సీమలు సుభిక్షంగా ఉన్నప్పుడే, రాష్ట్ర అభివృద్ధి కూడా అన్ని విధాల సాధ్యపడుతుందని విజయలక్ష్మి స్పష్టం చేశారు మన పంచాయతీ, మన సాధికారత అంటే మన గ్రామాన్ని మనమే పరిపాలించుకోవడం ద్వారా అభివృద్ధిలోకి తీసుకునిపోవడమేనని ఆమె చెప్పారు ఇటువంటి కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయని విజయలక్ష్మి చెప్పారు సమావేశంలో మాజీ సర్పంచ్ ఏ శ్రీరాములు పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ మస్తాన్ వలి తోపాటు పలు శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శి పద్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కర్నాటక మద్యం అమ్ముతున్న వ్యక్తిఅరెస్ట్



**పలమనేరు ఆగస్టు 23,(పెన్ పవర్)**

గంగవరం మండలం కీలపట్ల పంచాయతీ, నల్లసానిపల్లి గ్రామానికి చెందిన బాబు గాజుల వ్యాపారం చేస్తూ,అదే ముసుగులో తన గాజులు అమ్మే బ్యాగులో కర్నాటక మద్యం ప్యాక్కెట్లు కొని వాటిని అందులో పెట్టుకొని పైన గాజులు పెట్టుకొని గంగవరం మండలం చుట్టుప్రక్కల గ్రామాల్లో మద్యం ప్యాక్కెట్లు అమ్ముతూ ఉండగా గంగవరం సిఐ ప్రసాద్ ముద్దాయిని పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండుకు పంపారు. ఇందులో పట్టుబడిన ఒరిజినల్ ఛాయిస్ 90మిల్లీ 432 ప్యాకెట్ల విలువ 30వేల రూపాయలు కాగా పట్టుబడిన వాహనం విలువ మరో 30వేల రూపాయలు ఉంటుందని పోలీసు అధికారులు తెలిపారు.

# ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టరీ ప్రసాద్‌కు పలువురు అభినందనలు

**ఒంగోలు పెన్ పవర్ ఆగస్టు 23**



ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవి విరమణ సందర్భంగా మిషన్ అంబేద్కర్ ఇండియా నాగులప్పలపాడు సభ్యులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజే శారు. ఈ సందర్భంగా దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, మిషన్ అంబేద్కర్ఇండియా ప్రెసిడెంట్ పాలడుగు విజయేంద్ర బహుజన్ మాట్లాడుతూ నాగులప్పలపాడు మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించే క్రమంలో భూమి పూజ నుండి విగ్రహం ప్రారంభోత్సవం వరకు వెన్నంటే ఉండి అమూల్యమైన సహకారం అందించారన్నారు. షెడ్యూల్ కులాలు,వెనకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన ఎంతో పాటు పడ్డారని,విజేంద్ర బహుజన్ అన్నారు. వెనకబడిన వర్గాల హక్కులను కాపాడుతూ వారిని పైకి తీసుకురావాలటంలో ఎంతో కృషి చేశారని తెలిపారు.కృష్ణా జిల్లా మచిలీపట్నంలో జన్మించిన ఆయన దళిత వర్గాలు,అనగారిన వర్గాలు, వెనకబడిన పేద వర్గాల కోసం 30 ఏళు ్లగా న్యాయవాద వృత్తిని చేస్తూనే వారి అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని తెలిపారు.భూమి హక్కుల కోసం దళితులు చేస్తున్న పోరాటంలో ఆయన వంతు కృషి చేశారని,అణగారిన వర్గాల శ్రేయస్సు కోసం ఆయన చేసిన కృషి చిరస్మర ణీయమని, సామాజిక న్యాయం, సమానత్వం, పేదవారిపట్ల నిబద్ధత చూపించడంలో మారుపూడి విక్టరీ ప్రసాద్ కే దక్కుతుందని, అనడంలో ఎలాంటి సందేహంలేదని, ఆగస్టు 2021 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్నప్పటినుండి రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం వారి ఎదుగుదలకు పార్టీలకతీతంగా ఎంతో సేవ చేశారని మిషన్ అంబేద్కర్ ఇండియా నాగులప్పలపాడు కమిటీ సభ్యులు ఆయనను సత్కరించటం ఎంతో సంతోషంగా ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొని మారుపూడి విక్టరీ ప్రసాద్ ను ఘనంగా సత్కరించారు.

# ఉలవపాడు ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన అంకమ్మ

**ఉలవపాడు పెన్ పవర్, ఆగస్టు 23**

ఉలవపాడు నూతన ఎస్సైగా కె. అంకమ్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ బాజిరెడ్డి విఆర్ కు వెళ్లారు. నెల్లూరు ఎస్పీ ఆఫీసు నందు విధులు నిర్వహిస్తున్న అంకమ్మ బదిలీపై ఉలవపాడు పోలీస్ స్టేషన్ కు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ అంకమ్మ మాట్లాడుతూ ఉలవపాడు స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలకు, ఫ్రెండ్లీ పోలీసింగ్ కు ప్రాధాన్యత నిస్తానని తెలిపారు. అక్రమ మద్యం, అక్రమ ఇసుక రవాణా, కోడి పందెం, పేకాట, గంజాయి లాంటి మాదకద్రవ్యాల వినియోగంపై చట్టపరమైన కట్టిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉలవపాడు స్టేషన్లోని సిబ్బంది ఎస్సై అంకమ్మకు శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఎస్ఐ అంకమ్మ కరోనా సమయంలో కందుకూరు రూరల్ ఎస్సైగా విధులు నిర్వహించారు. కరోనా సమయములో కందుకూరు ప్రజలకు మంచి సేవలు అందించి ప్రజల మన్ననలు పొందారు.




# సెయింట్ ఆన్స్‌లో ఫైనాన్షియల్ మార్కెట్‌లపై అవగాహన



**చీరాల, ఆగస్టు 23,పెన్ పవర్**

చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి లో, ఫైనాన్షియల్ మా ర్కెట్లపై, అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు లు సంయుక్తంగా తెలియజేశారు. యం.బి.ఎ ఆఖరు సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు, ఫై నాన్షియల్ మార్కెట్లపై అవగా హనా కార్యక్రమాన్ని, చీరాల లోని స్టీల్ సిటి సెక్యూరిటీస్ లిమిటెడ్ వారి సహకారంతో నిర్వహించినట్లు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీష్ బాబు తెలిపారు. ఈ సందర్భం గా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ఫైనాన్షియల్ మా ర్కెట్లపై అవగాహన కలిగి ఉం డాలని, దానిలో పెట్టుబడులను పెట్టి, దాని ద్వారా అధిక రాబ డులను పొందాలని ఆకాంక్షిం చారు. యం.బి.ఎ విభాగాధి పతి డాక్టర్ ఆర్.ఇమ్మానియేల్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి స్టాక్ మార్కెట్ లో పెట్టుబడు లను, సరైన సమయములో సరైన విధంగా ఎలా పెట్టి, తద్వారా అధిక రాబడులను పొందటంపై అవగాహనను పెంపొందించుకో వాలన్నారు. యం.సి.యక్స్ నుండి ముఖ్య అతిధిగా విచ్చేసిన యం.సాంబ శివరావు మాట్లాడుతూ,భారత దేశంలో ఫైనాన్షియల్ మార్కెట్లు పరిధి చాలా పెద్దదని, దాని ద్వారా సంవత్సరానికి రు.లక్ష కోట్లకు పైగా, ప్రభుత్వానికి టా క్స్ రూపంలో ఆదాయం సమ కూరుతుందని తెలిపారు. స్టాక్ మార్కెట్లో ఎంతోమందికి, ఉపా ధిఅవకాశాలుఉన్నాయన్నారు. యం.బి.ఎ విద్యార్థులకు స్టాక్ మార్కెట్ పై అవగాహన కల్పిం చి, స్టాక్ మార్క్ షేర్ల ధరలు, మిగతా వాటికన్నా ఎలా పెరు గుతాయో వివరంగా తెలిపారు. ఉదాహరణకు 1999 లో ఇన్ఫో సిస్ షేర్లో రు.10,000 పెట్టుబడి పెట్టిన వారికి, ఈ రోజు ఆ షేర్ల విలువ రు.1.80 కోట్ల రూపా యలని తెలిపారు. మ్యూచువ ల్ ఫండ్స్ గూర్చి వివరంగా తెలి పారు. షేర్ మార్కెట్లో ఇన్వెస్ట ర్స్, స్పెక్యులేటర్స్, హెడ్జర్స్, అర్బిట్రేటర్స్ గూర్చి తెలిపారు. యన్.ఐ.యస్.యం సర్టిఫికేష న్ గూర్చి వివరంగా తెలిపి, దా ని వలన విద్యార్థులకు కలుగు ప్రయోజనాలను తెలిపారు. విద్యార్థుల సందేహాలను నివృ త్తి చేశారు.

# స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు









**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 23:**

రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ గ్రామపంచాయతీ పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఉలవపాడు మండలం ఆత్మకూరు, కందుకూరు మండలం కొండముడుసుపాలెం గ్రామాల్లో శుక్రవారం జరిగిన గ్రామసభల్లో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్జీల రూపంలో ప్రజలు తెలియజేసిన సమస్యల గురించి అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వం సర్పంచ్ లను కేవలం ఉత్సవ విగ్రహాలుగా చూసిందని, సుమారు 1000 కోట్ల రూపాయల పంచాయతీ నిధులను దారి మళ్ళించిందని విమర్శించారు. కనీసం గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం, వీధిలైట్లు రిపేర్లు చేయటానికి కూడా నిధులు లేకుండా చేసి, గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పంచాయతీలకు ప్రాణం పోసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని, ఇటీవల దాదాపు 1450 కోట్ల ఆర్థిక సంఘం నిధులను పంచాయతీలకు విడుదల చేశారని గుర్తు చేశారు. సంపద సృష్టించి అభివృద్ధి చేయటం నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యమని అన్నారు. పంచాయతీల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4,500 కోట్ల నిధులతో 87 రకాల పనులకు ఆమోదం తెలిపిందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు చెప్పారు. సెప్టెంబర్ నుంచి వచ్చే ఏడాది మార్చి మధ్య ఏడు నెలల్లో చేపట్టబోయే అభివృద్ధి పనుల గురించి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ప్రధానంగా ఉపాధి హామీ పథకం ద్వారా 9 కోట్ల పని దినాలు కల్పించి, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తామని మాటిచ్చామని, దాని ప్రకారమే పంచాయతీలు సుసంపన్నం కావాలనే సుదూర లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం ముందడుగు వేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. దేశంలోనే మొదటిసారిగా రాష్ట్రంలోని 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలను నిర్వహించడంతోపాటు గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఈ సందర్భంగా చర్చించారు. సమస్యలన్నీ ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజలకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గ్రామ సభలకు ముందు మహాత్మా గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉలవపాడు లో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో విజయ, తహసిల్దార్ లావణ్య, డిఎల్పిఓ కృష్ణమోహన్, స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, సర్పంచ్ నాళం గోవిందమ్మ, మండల టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, స్థానిక నాయకులు అమరనేని రాములు, బెల్లం కృష్ణమోహన్, మద్దసాని మహేంద్ర పాల్గొన్నారు. కొండముడుసుపాలెం కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో వెంకటేశ్వరరావు ఏడిఏ అనసూయ, డి ఎల్ పి ఓ కృష్ణమోహన్, సర్పంచ్ తుమ్మా కోటేశ్వరమ్మ, ఎంపీపీ ఇంటూరి సుశీల, ఏపీడి బాబురావు, మండల టిడిపి అధ్యక్షులు నార్నే రోశయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రకాశం పంతులు జయంతి వేడుకలు













**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు23**

ఆంధ్ర కేసరి సేవా సమితి అధ్యక్షులు మంచిరాజు మురళీ ఆధ్వర్యంలో ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు 153 వ జయంతి కార్యక్రమం కోవూరు రోడ్డు లోని ఆంధ్ర కేసరి విగ్రహం వద్ద ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధి గా కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. ముఖ్యమంత్రిగా పని చేసిన ప్రకాశం పంతులు చివరి అంకంలో తినడానికి కూడా ఇబ్బందులు పట్టారని అలాంటి నాయకులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ కందుకూరు నెల్లూరు జిల్లాలో కలవడం బాధాకరమని ప్రకాశం జిల్లాలో తిరిగి కలపాలని ఎమ్మెల్యే ఇంటూరి కృషి చేయాలని అన్నారు. బిజెపి నాయకులు ఘట్టమనేని హరిబాబు మాట్లాడుతూ ప్రకాశం పంతులను ఆదర్శంగా తీసుకొని ఉన్న దాంట్లో ఎంత కొంత పేదలకు సహాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కందపురి బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు ఇప్పగుంట నాగరాజారావు, రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘ%ళి% గౌరవ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు,రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఇప్పగుంట మాధవరావు, మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామి ఆలయ ధర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్,తన్నీరు మల్లిఖార్జున,ఆంధ్ర కేసరి సమితి సభ్యులు గణపతిరాజు శేషగిరిరావు, కాకర్ల రాజగోపాల్, ఆర్.ఎం.పి డాక్టర్ రాధాకృష్ణమాచార్యులు, వివిధ పార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# సినర్జన్ యాక్టివ్ కర్మాగారం పై క్రిమిన చర్యలు తీసుకోవాలి

## సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి






**పరవాడ (పెన్ పవర్ )ఆగస్టు 23**

పరవాడ ఫార్మసిటీలో అర్ధరాత్రి 12 గంటల సమయంలో గురువారం రాత్రి నలుగురు కార్మికుల గాయాలకు గురయ్యారు జార్ఖండ్ ముగ్గురు విజయనగరం జిల్లాకు చెందిన ఒక్క కార్మికుడు గాయపడ్డారు సినర్జన్ యాక్టివ్ యూనిట్ 3లో సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రమాదం జరిగిన కంపెనీని ఆయన సందర్శించారు అనంతరం మాట్లాడుతూ ఫార్మా పరిశ్రమంలో వరస ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయని కార్మికుల రక్షణ భద్రత సంక్షేమం పూర్తిగా గాలికి వదిలేసాయని ప్రభుత్వం ఇప్పటికైనా సమగ్ర విచారణతో పాటు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని గాయపడ్డ వారికి మెరుగని వైద్యం అందించాలని గని శెట్టి డిమాండ్ చేశారు సిపిఎం జిల్లా కార్యదర్శి కే లోకనాథం, సిఐటియు జిల్లా కోశాధికారి బివి శ్రీనివాసరావు, సంతోష్, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు ప్రమాదం జరిగిన ఘటన స్థలాన్ని సిఐటియు నేతల పరిశీలించారు.

# ఆంధ్రకేసరి టంగుటూరికి జిల్లా రెవెన్యూ అధికారి ఘన నివాళి



**అనకాపల్లి(పెన్ పవర్), ఆగస్టు 23**

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టర్ కార్యాలయ వీసీ హాలులో శుక్రవారం ఉదయం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సమాజానికి ప్రకాశం పంతులు అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు, కోపరేటివ్ ఆడిట్ అధికారి గోవిందరాజులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దారకొండలో ఉపాధి హామీ పథకం పనులపై ప్రత్యేక గ్రామసభ

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 23**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దారకొండ పంచాయతీలో స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించటం జరిగింది. ఈ సభను ఉద్దేశించి సర్పంచ్ రాజు మాట్లాడుతూ ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని, మరియు గ్రామంలో అవసరమైన చోట సీసీ రోడ్లు చెక్ డ్యాములు నిర్మాణం, అవసరమైన చోట బీటీ రోడ్డు కొరకు ఈ గ్రామ సభలో తీర్మానం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పంచాయతీలో గల ఉపాధి హామీ పనుల పథకంపై దరఖాస్తులు స్వీకరించి తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ గా ట్రైబల్ వెల్ఫేర్ ఎఈ రఘు, స్థానిక ఎంపీటీసీ మాడి రామన్న, ఉప సర్పంచ్ దొర నారాయణ, గ్రామస్తులు సుంకరి విష్ణుమూర్తి,మల్లుదొర, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

